RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 14 జనవరి 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:189

# అగ్నిగుండం చేస్తే

## ప్రజలు మిమ్మల్నే అగ్నిగుండంలోకి నెట్టెస్తారు

**ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చి ప్రేలాపనలు**

**– బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి ధ్వజం**

**సత్తుపల్లి పర్యటనలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమంలో అగ్గిపెట్టె పట్టుకుని యువతను రెచ్చగొట్టిన వారు చావలేదు కానీ..అమాయకపు వేలాది పిల్లల్ని పొట్టనపెట్టుకున్నరు.ప్రశాంతంగా ఉన్న తెలంగాణను స్వార్థం కోసం మళ్లీ జిల్లాల పేరుమీద ఉద్యమాలు చేస్తాం..అగ్నిగుండాలు చేస్తాం..సామాన్య ప్రజలను బలిచేస్తాం అంటే..ఊరుకునే ప్రసక్తే లేదు..ప్రజలు తెలివైన వారు.. అన్నీ గమనిస్తున్నారు మీరు ప్రజల్ని రెచ్చగొట్టి అగ్నిగుండం తయారుచేసి చలికాసుకుంట్ అంటే..ప్రజలు మిమ్మల్నే అగ్నిగుండంలోకి నెట్టెస్తారు.శాస్త్రీయంగా లేని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల విభజనను తప్పకుండా సరిచేస్తాం. శాసనసభలో చర్చించి, రిటైర్డ్ జడ్జీ ద్వారా కమీటి వేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, కేబినెట్ లో చర్చించి ప్రజలకు అనుకూలమైన విధంగా సరైన పునర్వవస్థీకరణ చేస్తాం. సత్తుపల్లి : పదేళ్ల పాలనలో రా(ష్టాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడుతున్నారు , . మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81 మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మొన్నటి పంచాయతీ ఎన్నికల





ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రోడ్డు మీద పిచ్చి కుక్క కరిస్తే ఎలా పిచ్చెక్కినట్లు వాగుతారో.. అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.– మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే గతి!గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 69 శాతం సీట్లు గెలిచి కాంగ్రెస్ తన జైత్రయాత్రను చాటింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ దాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తాం: మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**

ఉగాది నాటికి హాస్పిటల్‌ను ప్రారంభిస్తామని వెల్లడిహాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి.. ఎలక్ట్రికల్ వర్క్స్ కొన్ని ఇంకా చేయాల్సి ఉంది. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర ఎక్విప్‌మెంట్ ఏర్పాటు కూడా చివరి దశలో ఉంది.ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్ఐ వంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పూర్తయింది.మాది ప్రచార ఆర్భాటం ఉండదు.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మా ఆరాటంఅన్నిరకాలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో ఉగాది నాటికి పేషెంట్లకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తాంవెయ్యి బెడ్ల ఈ హాస్పిటల్‌లో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నాం.గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుంది. ఇక్కడే అవసరమైన రీసెర్చ్ జరుగుతుంది.ఇక్కడే అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం.అన్నిరకాల అవయవమార్పిడి సర్జరీలు చేసేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో తెస్తున్నాం.ఆరోగ్యశాఖలో గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. ఇంకో 7 వేలకుపైగా ఉద్యోగాల భర్తీ అవుతున్నాయి. మరిన్ని నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నాం.డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత ఉండదు.



## తెలుగు ప్రజలందరికి భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు:

# ఎమ్మెల్సీ మహేష్ కుమార్




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** తెలుగు ప్రజల పండుగలలో అత్యంత విశిష్టమైన భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ అనేది రైతుల కష్టానికి ప్రతిఫలంగా నిలిచే పండుగగా, ప్రకృతి–మనిషి మధ్య అనుబంధాన్ని ప్రతిబింబించే మహత్తర పర్వదినంగా ఆయన పేర్కొన్నారు. మూడు రోజుల పండుగల్లో తొలి రోజు భోగి ధనుర్మాసానికి ముగింపు పలికే పర్వదినంగా, కొత్త జీవనానికి ఆహ్వానం పలికే శుభసూచకంగా భావిస్తారు. రెండోరోజు మకర సంక్రాంతి నాడు సూర్యుడు ఉత్తరాయణంలో ప్రవేశించడం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగు, సంతోషం, శుభఫలితాలు నిండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు అమలు చేస్తోందని, రైతులు ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకునేలా చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా, సాగునీటి ప్రాజెక్టులు, పంటలకు గిట్టుబాటు ధరలు వంటి అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకుంటూ, సంప్రదాయాలు, సంస్క ృతిని



కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.× పేదలు, రైతుల, కార్మికుల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.చివరిగా, భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాలు ప్రతి ఇంటా ఆనందాన్ని, ఐక్యతను, శ్రేయస్సును నింపాలని కోరుకుంటూ మరోసారి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ , పీసీసీ చీఫ్ చిట్ చాట్ బి ఆర్ ఎస్ కు గతం తప్ప భవ్యస్యతు లేదు బిజెపికి రాష్ట్రంలో ప్రభావం చూపించే స్థితి లేదు కవిత మాట్లాడే మాటలకు బి ఆర్ ఎస్ నుంచి సమాధానం లేదు దింతో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ప్రజలు నమ్ముతున్నారు ఇందువల్ల బీవర్ ఎస్ ను ప్రజలు ఆదరించరు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అవినీతిని అక్రమాలను అంగీకరించరు బీజేపీ హిందూ సెంటిమెంట్ తో ఎన్నిసార్లు ప్రజలను మద్దతు పొందగలరు దేవుళ్లను రాజకీయాల్లోకి లాగి లబ్ది పొందాలని చూస్తుంది బీజేపీ ఇది మంచి పద్ధతి కాదు మేము కూడా హిందువులమే అదే దేవుళ్లను మేము కూడా పూజిస్తాం దేవుళ్లను దేవుళ్ళ గానే చూడాలి మా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదు ప్రజల అవసరాలకు తగ్గట్లు మా ప్రజా ప్రభుత్వం పాలన చేస్తుంది భగవంతుడిని రాజకీయాల్లోకి రాగి ఓటు బ్యాంకు పెంచుకుంటున్నారుకాంగ్రెస్ పార్టీ లో 90 శాతం హిందువులమే మేమంతా దేవుళ్లను పూజిస్తాం మంత్రుల శాఖల విషయంలో సీఎం జోక్యం లేదని నిన్న మంత్రి కొమటి రెడ్డి మాట్లాడారు మొదటిసారి హైదరాబాద్ బయట కాబినెట్ మీటింగ్ పెట్టడం శుభ పరిణామం సినిమా రంగంలో మాకు అంతా సమానమే మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్ లేకుండా చూస్తాం కాంగ్రెస్ పార్టీలో నేను ....అన్న... పదానికి విలువ లేదు జిల్లాల విభజన బి ఆర్ ఎస్ అశాక్ష్మయంగా జరిగింది ఇలా ఎక్కడ జరగలేదు ఇప్పుడు కమిటీ వేసి శాక్ష్మయంగా మార్పులు చేర్పులు చేయాలని మాసీఎం భావిస్తున్నారు జిల్లాలను తీసెయ్యాలన్న ఆలోచన మాకు లేదుభూభారతి లో అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉంటె ఇవ్వండి చర్యలు తీసుకుంటాంకార్పొరేషన్ చైర్మన్ల భర్తీ చేస్తాం , పదవులు తక్కువ ఉన్నాయి డిమాండ్ అదికంగా ఉందినీటి వాటా విషయంలో రాజీ లేదు ఎక్కడ వెనక్కి తగ్గేది లేదుపార్టీ మారిన నియోజక వర్గాల్లో పార్టీ నాయకులకు ఇబ్బంది లేకుండా చూస్తాం



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** గాంధీ భవన్ లో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ కేంద్ర మంత్రివర్యులు,మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ శ్రీ డా. మర్రి చెన్నారెడ్డి జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి నివాళులు అర్పించిన టీపిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు, వైస్ ప్రెసిడెంట్ కుమార్ రావు,మాజీ పిసిసి గిడుగు రుద్రరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

ప్రజాబలం

14 జనవరి 2026 బుధవారం

# రెండేళ్లలో 9572 ఉద్యోగాలు భర్తీ చేశాం

**మరో 7267 ఉద్యోగాల భర్తీ చివరి దశలో ఉంది**

**త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు ఇస్తాంప్రభుత్వ హాస్పిటళ్లలో ప్రతి పోస్టునూ రిక్రూట్ చేస్తాం**

**ప్రతి పౌరునికి మెరుగైన వైద్య సేవలు అందిస్తాం**

**ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన 1257 మందికి నియామక పత్రాల అందజేత**



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో మరో భారీ నియామక ప్రక్రియ పూర్తయింది. ఒకేసారి 1,257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు (గ్రేడ్-2) నియామక పత్రాలను అందజేసే బృహత్తర కార్యక్రమం మంగళవారం కోటిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా వేగంగా ఈ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. 2024 సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2025 నవంబర్ నాటికి నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. మొత్తం 23,323 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 1257 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. డీఎంఈ పరిధిలో 764, డీపీహెచ్‌లో 300, టీవీవీపీలో 180, ఎంఎన్‌జేలో 13 మందికి పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. ::ఒకప్పుడు రోగి లక్షణాలను బట్టి వైద్యం చేసేవారు. కానీ నేడు రోగ నిర్ధారణ జరిగిన తర్వాతే చికిత్స ప్రారంభిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే రిపోర్టులే డాక్టర్లకు ప్రామాణికం. వైద్య వ్యవస్థకు మీరు కళ్లు, చెవుల్లాంటి వారు. మీ రిపోర్టుల్లో కచ్చితత్వం ఎంతో ముఖ్యం. ఎన్ఏబీఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ ల్యాబ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ల్యాబ్ టెక్నీషియన్లు తీసుకోవాలి:: అని మంత్రి పేర్కొన్నారు. రెండేళ్లలో



9572 ఉద్యోగాల భర్తీనిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో 70 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని మంత్రి గుర్తుచేశారు. ఒక్క ఆరోగ్య శాఖలోనే ఇప్పటివరకు 9,572 పోస్టులను భర్తీ చేశామని, మరో 7,267 పోస్టుల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. ఆర్థిక శాఖ అనుమతి ఉన్న మరో 996 పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదనంగా 2,344 పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపామని మంత్రి స్పష్టం చేశారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతెలంగాణను ఆరోగ్య రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, ప్రతీ జిల్లాలో ఎన్‌సీడీ క్లినిక్స్, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు, ట్రాన్స్‌జెండర్ల కోసం మైత్రి క్లినిక్స్, గాంధీ ఆసుపత్రిలో ఉచిత ఐవీఎఫ్ సేవలు అందుబాటులోకి తెచ్చామని వివరించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్ కేర్‌గా మారుస్తున్నామని మంత్రి వెల్లడించారు. త్వరలోనే నూతన హెల్త్ పాలసీని రూపొందించి, అమలు చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశం ఉన్న ఆరోగ్యశాఖను సీఎం రేవంత్ రెడ్డి తనకు ఇచ్చారని, ఈ శాఖకు మంత్రిగా ఉన్నందుకు తనకు చాలా ఆనందంగా ఉందని మంత్రి వెల్లడించారు.

## రూపాయి బలహీనత వెనుక వ్యూహం

భారత రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోంది. ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఒక డాలర్‌తో పోలిస్తే రూ.90 మార్కును దాటింది. దీంతో దేశంలో ద్రవ్యోల్బణం భయాలు పెరిగాయి. సామాన్యుడిపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతుంది. కానీ ఈ పతనం వెనుక ఆర్బీఐ ఒక గొప్ప వ్యూహాత్మక ప్రణాళిక దాగి ఉంది. అమెరికా భారీ టారిఫ్‌లను ఎదుర్కోవడానికి దేశీయ ఆర్థిక వృద్ధిని కాపాడటానికి మానిటరీ పాలసీని రూపాయిని ఆయుధంగా మార్చారు. రూపాయి 90కి చేరడం కేవలం పతనం కాదు, ఆర్థిక పోరాటంలో భాగమే. అమెరికా ట్రంప్ పరిపాలన భారత దిగుమతులపై 25?60% టారిఫ్‌లు విధించడంతో దేశీయ పరిశ్రమలు ఒత్తిడిలో పడ్డాయి. దీంతో ఆర్బీఐ రేట్ కట్‌లు, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచి రూపాయి విలువను కొంత బలహీనపరచడం ద్వారా ఎగుమతులకు పోటీశక్తి పెంచింది. దీంతో టెక్స్‌టైల్స్, ఫార్మా, ఐటీ రంగాలు ప్రయోజనం పొందాయి. అమెరికా భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు పెంచడంతో దిగుమతుల ఖర్చు రూ.50 వేల కోట్లు పెరిగింది. రూపాయి 85 నుంచి 90కి చేరడంతో భారత ఎగుమతులు 8?10% పోటీశక్తి పొందాయి. ఎంఎస్ఎంఈలు, చిన్న పరిశ్రమలు అమెరికా మార్కెట్‌లో ధరల పోటీలో ముందుకు వచ్చాయి. ఆర్బీఐ ఫారిన్ ఎక్స్?చంజ్ రిజర్వులను 650 బిలియన్ డాలర్లకు చేర్చి మార్కెట్ స్థిరత్వం కాపాడిందిఆర్బీఐ రెపో రేట్‌ను 6.25%కి తగ్గించి రుణాల ఖర్చును తగ్గించింది. ద్రవ్యోల్బణం 4.5%లో ఉంచి ఆర్థిక వృద్ధిని 7%కి చేర్చారు. రూపాయి బలహీనత వల్ల ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్ పెరిగినా, దేశీయ ఉత్పత్తులపై ఆధారపడటం పెరిగింది. పీఎల్ఐ స్కీమ్‌లు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలు ఈ వ్యూహానికి మద్దతుగా నిలిచాయి. రూపాయి వ్యూహం వల్ల భారత్ యూరోప్, ఆఫ్రికా మార్కెట్‌ల వైపు మళ్లింది. అమెరికా టారిఫ్‌ల ప్రభావం 40%కి తగ్గింది. పీఎల్ఐ స్కీమ్‌ల కింద మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 25% పెరిగాయి. 2026 చివరిలో రూపాయి 88?89 పరిధిలో స్థిరపడి జీడీపీ 7.5% వృద్ధి సాధిస్తుందని అంచనా. భారత్ పెట్రోల్, ఫోన్లు, యంత్రాలు వంటి చాలా వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇవి ఎగుమతుల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. డాలర్ ప్రపంచంలోనే పెద్ద కరెన్సీ. కాబట్టి అన్ని దిగుమతులకు డాలర్‌లోనే డీల్ ఉంటుంది. రూపాయి తగ్గితే, దిగుమతి ధర పెరుగుతుంది. దీన్ని 'ఇంపోర్టెడ్ ఇన్‌ఫ్లేషన్' అంటారు. దీని వల్ల ధరలు పెరిగి ఆర్థిక వ్యవస్థపై చెడు ప్రభావం పడుతుందిరూపాయి బలహీన పడితే ఎగుమతులు చేసే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ఒకవేళ బలపడితే దిగుమతులు చేసేవారికి ప్రయోజనం ఉంటుంది. ప్రస్తుతం రూపాయి భారీగా పడిపోతోంది కాబట్టి డాలర్ రెవెన్యూ పొందే కంపెనీలకు ప్రయోజనం ఉంటుంది. ముఖ్యంగా 5 పెద్ద కంపెనీలకు లాభం ఉంటుంది. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

ఐటీ కంపెనీలు రూపాయి తగ్గడం వల్ల మంచి లాభం పొందతాయి. ఎందుకంటే వాళ్ల ఆదాయం ఎక్కువగా డాలర్‌లోనే వస్తుంది. ఇన్ఫోసిస్‌కి అమెరికా నుంచి 22 బిలియన్ డాలర్ల ఆదాయం వస్తుంది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఇదే 60 శాతం ఉంటుంది. అయితే క్లయింట్లకు కొంచెం డిస్కౌంట్ ఇవ్వాల్సి వస్తుంది. అయినా, మిగిలిన లాభం ఆపరేటింగ్ మార్జిన్‌లో కనిపిస్తుంది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయంలో 31 శాతం, సుమారు 2 బిలియన్ డాలర్లు జూ నుంచే వచ్చింది. అక్కడి మార్కెట్ ధరలు రెవెన్యూకి చాలా కీలకం. జెనరిక్ మెడిసిన్ లో ధరల ఒత్తిడి ఉంది. కానీ స్పెషాలిటీ డ్రగ్స్ (ప్రత్యేక మందులు) సెగ్మెంట్‌ను కంపెనీ పెంచుకుంటోంది. జూలో స్పెషాలిటీ మందులకు పెద్ద మార్కెట్. కాబట్టి రూపాయి తగ్గడం ఈ కంపెనీకి మంచిది. 2025 ఆర్థిక సంవత్సరంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఆదాయంలో 23 శాతం అమెరికా నుంచే వచ్చింది. అమెరికా అదనపు టారిఫ్‌లు కంపెనీకి ఇబ్బంది కలిగించాయి. త్రైమాసిక ఫలితాల్లోనూ ఈ ప్రభావం కన్పించింది. అయితే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఓకే అయితే టారిఫ్‌లు తగ్గి, ఏజఖీకి మంచి రెవెన్యూ వస్తుంది. రూపాయి తగ్గడం వల్ల ఎగుమతుల ఖర్చు తగ్గుతుంది. అలాగే కంపెనీ మార్కెట్ పెరుగుతుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగుమతులు కూడా చేస్తుంది. పెట్రోకెమికల్స్, రిఫైనింగ్ వ్యాపారంలో అమెరికా, యూరప్‌కు వస్తువులు అమ్ముతుంది. రూపాయి తగ్గడం వల్ల డాలర్ ఆదాయం ఎక్కువ అవుతుంది. అయితే ఈ కంపెనీ దిగుమతులు కూడా ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా క్రూడ్ ఆయిల్ ను ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది. పూర్తిగా లాభం కాకపోయినా, ఎగుమతుల ద్వారా కొంత ప్రయోజనం పొందుతుంది. స్టీల్, మెటల్స్ ఎగుమతులకు రూపాయి తగ్గడం వల్ల ప్రయోజనం ఉంటుంది. విదేశాలకు స్టీల్ అమ్మేటప్పుడు డాలర్‌లో ఎక్కువ రూపాయిలు వస్తాయి. టాటా స్టీల్ అమెరికా, యూరప్ మార్కెట్లలో బలంగా ఉంది. గ్లోబల్ స్టీల్ డిమాండ్ బాగుంటే కంపెనీ ఎక్కువ ప్రయోజనం పొందుతుంది. మొత్తంగా ఆర్బీ రూపాయిని ఆయుధంగా మార్చి అమెరికా టారిఫ్ యుద్ధంలో భారత్ విజయం సాధించింది. సామాన్యుడికి తాత్కాలిక ఒత్తిడి ఉన్నా, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.


# గో ఆధారిత వ్యవసాయం తోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

**గో ఆధారిత వ్యవసాయం కొనసాగాలి**

**గోశాలల్లో పశువులను నిర్బంధించవద్దు ప్రకృతిలో స్వేచ్ఛగా అవి తిరుగాడాలి**

**రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ యాదవ్**






హైదరాబాద్ జనవరి 13 ( ); గో ఆధారిత వ్యవసాయం తోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరుగుతుందని, గో ఆధారిత వ్యవసాయం కొనసాగాలని, గోశాలల్లో పశువులను నిర్బంధించవద్దు ప్రకృతిలో స్వేచ్ఛగా అవి తిరుగాడాలని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేం సాగర్ ఆశపడుతున్నారు. గో ఆధారిత వ్యవసాయం పై ఆయన మాటల్లో చుస్తే కాల చక్రం ఒక్క సారి గిర్రున తిరుగుతే బాగుండు. పల్లె సీమల మట్టి వాసనలు మరో మారు ప రిమళిస్తే ఇంకా బాగుండు. నిర్జీవమైన పుడమి పునరుద్దరణ జరగాలంటే పశువుల మల మూత్రా లతో వ్యవసాయం కొనసాగించాల కొమ్ము ప్రేం సాగర్ పేర్కొన్నారు.. ఆరు పదుల వయస్సు లో తీవ్రమైన అనారోగ్యంతో ఇద్దరు సహాయకులు లేకుండా ఇంటి నుండి బయటకు వెల్లలేని ఆ యన మలి దశలో తొలి పొద్దును చూడాలని పరితపిస్తున్నాడు. ఎద్దు ఎవుసం, గొర్రె మేకలతో అచ్చమైన పల్లె కాజిపల్లెలో జన్మించిన ఆయన భీమారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన ఆయన ఉద్యోగం కోసం పటణానికి ప్రయనమయిన ప్రేం సాగర్ హైదరాబాద్ లో తీవ్రమైన అనారోగ్యంతో ఇద్దరు సహాయకులు లేకుండా ఇంటి నుండి బయటకు వెల్లలేని ఆ యన మలి దశలో తొలి పొద్దును చూడాలని పరితపిస్తున్నాడు. ఎద్దు ఎవుసం, గొర్రె మేకలతో అచ్చమైన పల్లె కాజిపల్లెలో జన్మించిన ఆయన భీమారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన ఆయన ఉద్యోగం కోసం పట్టణానికి ప్రయనమయ్యా డు. ప్రైవేటు కంపెనీల్లో పని చేస్తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నివాసమై ఉంటున్నా... పల్లె సీమల మీద ప్రేమానురాగం తగ్గ లేదు. వయస్సు పెరిగే కొద్ది రకరకాలైన వ్యాధులు ఆయనను వెంబడిస్తున్నా ఎంత మాత్రం వెరువకుండా పశువులను పెంచాలీ వాటి ద్వార వచ్చే మల మూ తాలతో పుడమిని పునరుద్దరించాలని ఆకాంక్షిస్తున్నాడు. మార్కెట్లో లభించే రక రకాలైన వంగ డాలను సాగు చేస్తూ దిగుబడి పెంచుకోవడం కోసం విరివిరిగా రసాయన ఎరువులు, పిచికారి మందులతో పుడమి సహజ లక్షణాలను కోల్పోందని ఆవేధన వ్యక్తం చేస్తున్నాడు. దీనంతటికి కారణం నాటి వ్యవసాయ విధానం నేడు కొనసాగించకపోయినా కనీసం పశువుల మల మూత్రాల తో పంట పొలాలకు పరిపుష్టి అందించాలని ఆకాంక్షిస్తున్నాడు. రైతు సంక్షేమ సేవా సంఘం ద్వార రాష్ట్ర వ్యాప్త ప్రచారంరైతును రాజుగ చూడాలి.. గోఆధారిత వ్యవసాయాన్ని తీసుకురావాలన్న తలంపుతో రైతు సంక్షే మ సేవా సంఘం ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించాడు. జిల్లాల వారిగా తిర ఎగుతూ సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించాలి. పశువులను పెంచి పోషించాలని ప్రచారం చేస న్నాడు. రసాయన ఎరువులు, పిచికారి మందులతో సహజత్వం కోల్పోయిన పంట పొలాలకు వ పున:జీవం అందించాలని కోరుతున్నాడు. పూర్వీకుల అడుగుజాడల్లో నడిచి పుడమి తల్లిని కాపా డుకుందామని ఊరూరా పిలుపునిస్తున్నాడు. భావితరాల వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రకృతిని పర్యావరణాన్ని రెండు కళ్లుగా భావించాలని అభ్యర్థిస్తున్నాడు. రైతు కు టుంబాలు, వ్యవసాయ కూలీలను కలుస్తూ ప్రకృతి వ్యవసాయానికి పూనుకోవాలని కోరుతున్నాడు. 3. దీనికి గోడు ప్రతి ఇంటిలో కాలానుగుణంగా పండ్లనిచ్చే చెట్లు పెంచడం, చెట్టు చేమ లేకుండా – ఏ ఇల్లు ఉండకుండా ప్రతి ఒక్కరు పచ్చదనాన్ని పెంపొందిచుకోవాలని పిలుపునిస్తున్నారు. నలుగున్న సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయ కోసం పరితపరైతు సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు చేసిన ప్రేం సాగర్ గత నాలుగున్న సంవత్సరాలుగా ప్రకృ తి వ్యవసాయం కోసం పరితపిస్తున్నాడు. హైదరాబాద్ లో ఉంటున్న ఆయన పట్టణ పరిసర ప్రాం తాలతో పాటు గ్రామీణ ప్రాంతాల వారిని ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాడు. ఆ లేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి రాయగిరిలో రైతులతో సమావేశమైన ఆయన అనారోగ్యాల కు ప్రధాన కారణం రసాయన ఎరువులతో పండించిన పంటలు ఆహారంగా తీసుకోవడమే అని వివరించారు. ఆరోగ్యంగా జీవించాలంటే సేంద్రి పద్దతుల్లో పండించిన పంటలను ఆహారంగా తీ సుకోవాలని సూచించారు. కొర్రలు, సామలు చిరుధాన్యాలు పండించాలని సూచించిన ఆయన రైతు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతు × సేవా సంఘం ద్వార సుమారుగా ఐదు లక్షల మందికి విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థల ద్వార సీడ్బాల్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపిన ఆయన ప్రకృతి వ్యవసాయం వై పు రైతులు దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు. పశువులను గోశాలల్లో బంధించవద్దు.. ప్రకృతిలో స్వేచ్ఛగా పశువులు తిరుగాలిపశువులను గోశాలల్లో నిర్బంధించవద్దని కొమ్ము ప్రేమా సాగర్ యాదవ్ డిమాండ్ చేస్తున్నాడు. వే ముల వాడలో గల రాజేశ్వర స్వామి గోశాలలో ఉన్నటువంటి పశువులు సుమారుగా 3 వేలు ప శువులకు పంపిణీ చేయించడంలో ప్రముఖ పాత్ర పోషించినట్లు తెలిపారు. అదేవిధంగా హైదరా బాద్ పట్టణ పరిసరాల్లో గల ప్రైవేట గోశాలల్లో ఉన్నటువంటి పశువులను రైతులకు పంపిణీ చే యాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. భవిష్యత్తరాల వారికి స్వచ్ఛమైన గాలి, ఆరోగ్య క రమైన ఆహారం అందించడం కోసం తనువు చాలించేంత వరకు గో ఆధారిత వ్యవసాయం వృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు

# సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి



**రూ. 250 కోట్లకుపైగా నిధులతో పనులు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్ష మేడారం జాతర ఏర్పట్లపై రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, జనవరి 13 : ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గత జాతరకానా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సీతక్క) లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క-సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి



అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రా(ష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు-సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో



పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దదపా 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావు లు ఆవిష్కారించారు.

## హైదరాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభమైన అంతర్జాతీయ పతంగుల మిఠాయిల పండు ప్రారంభించిన మంత్రులు జూపల్లి కృష్ణారావు

**పొన్నం ప్రభాకర్‌సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి వేడుకలు ఎంతో అవసరం: మంత్రి జూపల్లి.**

**పర్యాటక రంగం ద్వారా ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం.**



హైదరాబాద్, జనవరి 13: నగరంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ పతంగుల, మిఠాయిల పండుగ (×త్వతీఅఖ్‌ఆశీఅఝశ్రీ ఖఱవ ఖఅం ూఇవవ్ ఴీవర్‌ఆఝశ్రీ) మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, శతాబ్దాల చరిత్ర కలిగిన పతంగుల పండుగ, మన సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణ కోసం ప్రభుత్వం ఇలాంటి ఉత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ దేశాల, రా(ష్ట్రాల నుండి తరలివచ్చి ఎగురవేస్తున్న రంగురంగుల పతంగులు ఆకాశాన్ని మురిపిస్తున్నాయని పేర్కొన్నారు. తన చిన్నతనంలో పతంగులు ఎగురవేసిన మధుర జ్ఞాపకాలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గాలిపటాల తయారీని హైదరాబాద్‌లోనే పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచే ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు తమ బిజీ జీవితంలో కనీసం నెలకు రెండు రోజులైనా పర్యాటక ప్రదేశాలను సందర్శించాలి. దీనివల్ల మానసిక ఉల్లాసంతో పాటు, స్థానిక కళాకారులకు, వ్యాపారులకు ఆర్థికంగా చేయూత లభిస్తుంది॥ అని మంత్రి పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఫెస్టివల్‌ను ప్రజలందరూ సందర్శించి విజయవంతం చేయాలని కోరుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రా(ష్ట్రాల మిఠాయిల స్టాళ్లను మంత్రి జూపల్లిసందర్శించి, రుచులను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం.డి క్రాంతి వల్లూరి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహ రెడ్డి, హెరిటేజ్ డైరెక్టర్ అర్జున్ రావు, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్ డి సోలంకి, క్లిక్ (జూ×జఖ) ప్రతినిధులు లింబీ బెంజిమన్, పరమానంద శర్మ , అభిజిత్, తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ అనుకూల మీడియా నాపై దృష్ప్రచారం చేసింది

**సంపత్ కుమార్... ఏఐసీసీ సెక్రటరీ**


బిఆర్ఎస్ అనుకూల మీడియా నాపై దృష్ప్రచారం చేసింది. భ్రమరాంబ అనే కంపెనీ కింద భాషా అనే




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** వ్యక్తి సబ్ కాంట్రాక్టర్ గా పని చేసాడు. భాషా కు భ్రమరాంబ కంపెనీ 13 లక్షలు ఇవ్వాలి.. ఇవ్వకపోతే ఇప్పించమని భాషా నన్ను కోరాడు. భాషా అడగడం తో నేను భ్రమరాంబ కంపెనీ జీఎం కు ఫోన్ చేసి భాషా కు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని చెప్పా. అయినా భాషా కు డబ్బులు ఇవ్వలేదు. భాషా కు డబ్బులు ఇవ్వకుండానే మరో వ్యక్తి తో భ్రమరాంభ కంపెనీ పనిచేయించుకోవడం తో భాషా కు మరో జేసిబి డ్రైవర్ కు గొడవ కావడం తో పోలిస్ స్టేషన్ వరకు వెల్లింది. 8 లక్షలు కాస్తా 8 కోట్లు చేసి వార్తలు రాసారు. కేటీఆర్ యూ ట్యూబ్ ఛానెల్స్ లో 8 కోట్లు అని రాసి నాపై బురద జల్లారు.. పాలమూరు ప్రజల భిక్ష తో కేసీఆర్ ఎంపీ అయ్యాడు. కేసీఆర్ సీఎం అయిన తర్వాత పాలమూరు ను పట్టించుకోలేదు. పదేళ్లు గా నిర్లక్ష్యానికి గురైన పాలమూరు ప్రాజెక్టుల పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిగెత్తిస్తున్నారు. సంపత్ కుమార్ నిప్పు, నన్ను ప్రశ్నించే హక్కు ఎవరికి లేదు. భ్రమరాంభ కంపెనీ నల్ల మట్టి అమ్ముతుంది...దీనిపై నేషనల్ హైవే అథారిటీ కి ఫిర్యాదు చేస్తా.

భ్రమరాంబ కంపెనీ డైరెక్టర్ గా ప్రస్తుతం ఉన్న నాగేశ్వరరావు గతంలో గద్వాల్ ప్రాంతంలో ఎక్సైజ్ డి.సీ గా పని చేసారని అప్పట్లో ఆయన దొంగ సారా అమ్మే వాళ్లకు ఆయన కుమ్మక్కు అయ్యారని ఇప్పుడు ఆయన భ్రమరాంబ కంపెనీ డైరెక్టర్ గా బీజేపీ, బిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కు అయ్యి నాపైన దుష్ప్రచారం చేస్తున్నారు.. బిఆర్ఎస్ నాయకులు క్రిశాంక్ తనను అప్రతిష్ఠపాలు చేసేందుకు కుట్ర చూస్తున్నారుమ్ నేను ఆత్మభిమానం తో రాజకీయాలు చేస్తున్న.. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మీ పార్టీ నాయకులు నాకు ఎన్నో ప్రలోభాలకు గురి చేశారు.. అయినా నేను నమ్ముకున్న పార్టీ కోసం పని చేసా నా ఎమ్మెల్యే పదవిని కూడా బర్తరఫ్ చేశారు. నేనెందో మీ కేసీఆర్, కేటిఆర్ లను అడిగి తెకుసుకో.... సంపత్ కుమార్

# జనవరిలోనే మోడీకి కొత్త ఆఫీస్



న్యూఢిల్లీ, జనవరి12 సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా నూతన పార్లమెంట్ భవనం నిర్మాణం పూర్తయి.. అందులోనే కార్యకలాపాలు జరుగుతున్నాయి. తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ కొత్త కార్యాలయం 'సేవా తీర్థ్' సిద్ధమైంది. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించిన ఈ అత్యాధునిక కార్యాలయం ఈ నెలలోనే అందుబాటులోకి రానుంది. ఇందులో ప్రధాని ఆఫీసు, క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయాలు ఉంటాయి. సౌత్, నార్త్ బ్లాక్‌లను పురాతన భారతీయ నాగరికతను తెలిపే మ్యూజియంగా మార్చనున్నారు.ఢిల్లీలోని రైసినా హిల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొత్త కార్యాలయం దాదాపు సిద్ధమయ్యింది. భవనానికి తుది మెరుగులు దిద్దుతుండగా.. కొత్త ఆఫీసులోకి ప్రధాని మోదీ ఈ నెలలోనే అడుగుపెట్టనున్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో భాగంగా రైసినా హిల్‌లో ప్రధాన మంత్రి కార్యాలయం నిర్మాణం చేపట్టారు. దీనికి 'సేవా తీర్థ' అని నామకరణం చేశారు. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉండగా.. ఒకటి ప్రధాని ఆఫీసు, రెండోది క్యాబినెట్ సెక్రటేరియట్, మూడోది జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఏర్పాటుచేస్తున్నారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్‌లో ఇప్పటికే పార్లమెంట్ భవనం, ఉప-రాష్ట్రపతి నిలయం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే.ప్రధాని కార్యాలయం దాదాపు పూర్తి కాగా.. ఎనిమిది మంత్రిత్వ శాఖల భవనాల్లో మూడు ఇప్పటికే అందుబాటులోకి వచ్చి కార్యకలాపాలు మొదలయ్యాయి. కాగా, గతంలో ప్రధాని ఆఫీసుకు ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ అనే పేరును సూచించారు. కానీ తర్వాత దానిని సేవా తీర్థ్ (సేవకు పవిత్ర స్థలం అని అర్థం) అని నామకరణం చేస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొత్త కార్యాలయానికి సమీపంలోనే ప్రధానమంత్రి నివాసం కూడా నిర్మిస్తున్నారు. అది సిద్ధమయ్యాక, ఆయన 7, లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని నివాసం నుంచి అక్కడికి మారతారు.సేవా తీర్థ్‌లో ప్రముఖులను కలిసేందుకు అత్యాధునిక గదులు ఉన్నాయి. ఈ గదులు సాంకేతికంగా అన్ని సౌకర్యాలతో ఉండటమే కాకుండా, భారత సంస్కృతి, సంప్రదాయాలను కూడా ప్రతిబింబిస్తాయి. క్యాబినెట్ సమావేశాల కోసం ప్రత్యేకంగా ఓ హాలును రూపొందించారు. ప్రధానమంత్రి కార్యాలయం ఇప్పుడు ఓపెన్ ఫ్లోర్ నమూనాలో ఉంది. ఇది వర్క్ కల్చర్‌లో మార్పులను తీసుకురావడానికేనని అధికారులు చెబుతున్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్‌లోని రక్షణ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో కలిసి ఉంది. నార్త్ బ్లాక్‌లో హోమ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ఉండేవి. వీటిని ప్రస్తుతం కర్తవ్య భవన్‌లోని మార్చారు. బ్రిటిష్ కాలం నాటి ఈ సౌత్, నార్త్ బ్లాక్‌లను 5 వేల ఏళ్ల నాటి పురాతన భారతీయ నాగరికతను తెలియజేసే మ్యూజియంగా మార్చుతున్నారు. దీనికి సంబంధించిన తొలి దశను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రారంభించనున్నారు.

# వరంగల్ జిల్లాలకు మహర్దశ

వరంగల్, జనవరి 13, ఓరుగల్లు అభివృద్ధిలో మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ కీలక మైలురాయిగా మారనుంది. వరంగల్ వాసుల దశాబ్దాల కల నెరవేరుస్తూ.. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 295 కోట్లు విడుదల చేసింది. ఇది అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ రవాణా , పారిశ్రామిక రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయి. దీనితో పాటు కాజీపేట రైల్వే తయారీ కేంద్రం, మెగా టెక్స్‌టైల్ పార్క్ , 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓఆర్ఆర్ వంటి భారీ ప్రాజెక్టులకు కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి లేదా మార్చిలో ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇవి ప్రారంభం కానున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం ఓరుగల్లు. ముఖ్యంగా వరంగల్ వాసుల దశాబ్దాల కల అయిన మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ పనులు ఈ ఏడాది పట్టాలెక్కబోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విమానాశ్రయ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన భూసేకరణ కోసం ఇప్పటికే నిధులను కేటాయించడమే కాకుండా.. పాత నిబంధనలను సడలించి పనులు మొదలుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ జిల్లాల ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది.మామునూర్ విమానాశ్రయం కోసం దాదాపు 253 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం రూ. 295 కోట్లను విడుదల చేసింది. గతంలో హైదరాబాద్ విమానాశ్రయ ఒప్పందం ప్రకారం 150 కిలోమీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్ట్ ఉండకూడదనే నిబంధన ఉండేది. అయితే ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ అడ్డంకులను తొలగించింది. ఈ విమానాశ్రయంతో పాటు నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు పనులు కూడా వేగవంతం కానున్నాయి. ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్, టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులు నగర రవాణా వ్యవస్థను అగ్రస్థానంలో నిలబెట్టనున్నాయి.కేవలం విమానాశ్రయమే కాకుండా, మరికొన్ని భారీ ప్రాజెక్టులు కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే తయారీ కేంద్రం పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయి. సుమారు రూ. 521 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మందికి ఉపాధి లభించనుంది. అలాగే.. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ కూడా పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం 'పీఎం మిత్ర' పథకం కింద అదనపు నిధులు కేటాయించడంతో వస్త్ర పరిశ్రమలో వరంగల్ గ్లోబల్ హబ్‌గా మారే అవకాశం ఉంది.వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనం పనులు చివరి దశకు చేరుకున్నాయి. సుమారు రూ. 1,800 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ ఆసుపత్రి ఉత్తర తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. వీటితో పాటు నగరంలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు కూడా మోక్షం లభించనుంది. మొదటి దశలో రూ. 500 కోట్లతో ఈ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ఈ భారీ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి.

# పోలవరం-నల్లమలసాగర్ పూర్తైతే మనరాష్ట్ర ప్రయోజనాలు తీరుతాయి

## నీరు మిగిలితే తెలంగాణకు సైతం ఉపయోగం ఉంటుంది

అమరావతి పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై తెలంగాణా అభ్యంతరాలను సుప్రీం కోర్టు డిస్పోజ్ చేయడంపై మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న 3వేల టిఎంసిల నీటిలో 200 టిఎంసిలు మాత్రమే వాడుకుంటామని స్పష్టంగా చెబుతున్నాం. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణాకు ఎటువంటి నష్టం లేదని ముందునుండి మేం చెబుతూనే ఉన్నాం. తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో కలసి అభివృద్ధి చెందాలని సిఎం చంద్రబాబు ఆకాంక్ష అని అన్నారు.

గత 50ఏళ్ళలో గోదావరి వరదనీరు 1,53,000 టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలిసింది. ఈ సంవత్సరం కూడా 4600 టిఎంసిల నీరు వృధాగా సముద్రంలోకి పోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గోదావరి ఎగువన కాళేశ్వరం కు ఏమాదిరిగా అనుమతి ఇచ్చారో ఆవిధంగా దిగువన పోలవరం-నల్లమలసాగర్ కు అనుమతి ఇవ్వమంటున్నాం. పోలవరం దగ్గర వరద నీరును ఉపయోగించుకుంటే, ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకోవాలి, లేదంటే సముద్రంలో ఉప్పునీటిలో కలిసిపోతుంది. గోదావరిలో పుష్కలంగా నీరు ఉందనే ఆనాడు రాష్ట్ర విభజన తర్వాత కాళేశ్వరాన్ని తెలంగాణ నిర్మాణం చేస్తున్నా, మేము అడ్డుకోలేదు. పోలవరం-నల్లమలసాగర్ పూర్తైతే మనరాష్ట్ర ప్రయోజనాలు తీరిన తరువాత నీరు మిగిలితే తెలంగాణకు సైతం ఉపయోగం ఉంటుందని అన్నారు.

# సంక్రాంతి పండుగకు సిద్ధమయిన నారావారిపల్లె

నారావారిపల్లె సంక్రాంతి పండుగకు ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లె సిద్ధమయింది. నారావారిపల్లెకు బాలకృష్ణ సతీమణి వసుంధర చేరుకున్నారు. ఇవాల్టి నుంచి 15వ తేదీ వరకు నారావారిపల్లి లోనే సంక్రాంతి పండుగను నారా, నందమూరి కుటుంబ సభ్యులు చేసుకోనున్నారు.

సీఎం స్వగృహం ఎదురుగానున్న నందమూరి తారక రామారావు బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించనున్నారు.

మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులతో కూడా కలిసి సొంత ఊరిలో సీ.ఎం చంద్రబాబు భోగిమంటలు వేయనున్నారు. నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పలు క్రీడలను నిర్వహించనున్నారు.

# ట్రూ అప్ బాదుడు...

హైదరాబాద్, జనవరి 13, రాబోయే సంవత్సరానికి (2026 27) సంబంధించి ఎలాంటి ఛార్జీల భారాన్ని మోపని డిస్కంలు పాతకాలం నాటి ట్రూ అప్ ఛార్జీల భారాన్ని వినియోగదారులపై మోపేందుకు రంగం సిద్ధంచేశాయి. 2022-23, 2023- 2024 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ట్రూ అప్ ఛార్జీలకు సంబంధించి ఉత్తర మండల విద్యుత్తు పంపి ణీ సంస్థ(ఎన్పీడీసీఎల్), దక్షిణ మండల విద్యుత్తు పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్)లు రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) ముందు ఇందుకు సంబంధించిన పిటిషన్లన సమర్పించాయి. ఈ మూడేళ్లకు సంబంధించి మొత్తం రూ.8,532 కోట్లను వినియోగదారులపై భారం పడనుంది. విద్యుత్ కొనుగోలు అంచనాలకు, కొనుగోలు చేసినదానికి మధ్య తేడానే ట్రూఅప్ ఛార్జీలుగా చెప్పవచ్చు. 2022 ఎస్పీడీసీ ఎల్ రూ.4,104కోట్లు, ఎన్పీడీసీఎల్ రూ. 2,779 కోట్లను ట్రూఅప్ ఛార్జీలుగా ప్రతిపాదించాయి.అలాగే 2023 ఆర్థిక సంవ త్సరంలో ఈ రెండు డిస్కంలు కలిసి రూ. 2,448 కోట్లుగా ట్రూఅప్ ఛార్జీలను ప్రతిపాదించాయి. అంటే ఈ రెండు సంవత్సరాల్లో ట్రూఅప్ చార్జీలుగా రూ.9,331 కోట్లకు డిస్కంలు ప్రతిపాదించాయి. అయితే 2024 కొనుగోలు అంచనాలకంటే కొనుగోలు చేసిన విద్యుత్తు ఖర్చు తక్కువగా ఉండటంతో రెండు డిస్కంల పరిధిలో రూ.799 కోట్లు తక్కువగా తేలింది. మొత్తం మూడు ఆర్థిక సంవత్సరాలకు కలిపి రూ.8,532 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు అనుమతించాలని ప్రతిపాదిస్తూ డిస్కంలు చేసుకున్న విజ్ఞప్తిపై ఈఆర్సీ బహిరంగ విచారణ చేయనుంది. దీనిపై ఏమైనా అభ్యంత రాలుంటే ప్రజలు, సంస్థలు, ఎన్జీవోలు, నిపుణులు ఈనెల 31లోగా తెలపవ చ్చు. ఈ రెండు డిస్కంల పిటిషన్లపై ఫిబ్రవరి 27న హైదరాబాద్‌లోని ఈఆర్సీ భవన్‌లో బహిరంగ విచారణ జరుపుతుంది.

# ఫ్యూచర్ సిటీ కోసం వెబ్ సైట్...

హైదరాబాద్, జనవరి 13, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ పనులు వేగవంతమయ్యాయి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు అందించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థలు, వినోద కేంద్రాలతో కూడిన ఈ భావి నగరం భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చెందుతోంది.తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ (భారత్ ఫ్యూచర్ సిటీ) ప్రాజెక్టు పనులు శరవేగంగా పుంజుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు చేరువ చేసేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఐటీ శాఖలోని ఒక ప్రత్యేక విభాగం 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' పేరుతో అత్యాధునిక వెబ్‌సైట్‌ను సిద్ధం చేస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పోర్టల్‌ల తరహాలోనే ఇది ఉండనుంది. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో ఉన్న వెబ్‌సైట్‌లో ప్రాథమిక సమాచారం ఉండగా.. కొత్త పోర్టల్‌లో పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కోసం పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఇళ్ల నిర్మాణాలు, ప్లాట్ల క్రయవిక్రయాలు, అనుమతుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే వీలుంటుంది.రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామాల పరిధిలో ఈ భావి నగరం రూపుదిద్దుకుంటోంది. తొలి దశలో 32 గ్రామాల పరిధిలో 432 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దీనిని ప్రారంభించాలని అనుకున్నప్పటికీ.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా దీనిని 56 గ్రామాలు 765 చదరపు కిలోమీటర్ల భారీ విస్తీర్ణానికి పెంచారు. ఇక్కడ కేవలం ఐటీ, ఫార్మా సంస్థలే కాకుండా గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలు, అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు కొలువుదీరనున్నాయి. ఇటీవల నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047' విజయవంతం కావడంతో పెట్టుబడిదారుల నుంచి భారీగా ఆసక్తి వ్యక్తమవుతోంది.ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో భూ సరిహద్దుల నిర్ణయం కోసం ప్రత్యేకంగా 20 మంది సర్వేయర్లను ప్రభుత్వం నియమించింది. వీరు ప్రైవేటు, పట్టా, ప్రభుత్వ భూములను గుర్తించి సరిహద్దులు నిర్ణయిస్తారు. మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ శాశ్వత కార్యాలయాన్ని ఫిబ్రవరి నెలాఖరులోపు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టుపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు వెబ్‌సైట్‌లో 'ప్రశ్నలు-సమాధానాలు' విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు.

# కరీంనగర్ జిల్లాలో మార్పులు

కరీంనగర్, జనవరి 13, హుస్నాబాద్‌ను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపడం ఖాయమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజల అభీష్టానికి విరుద్ధంగా హుస్నాబాద్‌ను సిద్దిపేటలో కలిపిందని.. శాస్త్రీయంగా సరిహద్దులు మార్చినప్పుడు దీనిని పాత జిల్లాలోనే చేరుస్తామని భరోసా ఇచ్చారు. మరోవైపు.. అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాల సరిహద్దుల సవరణపై ప్రకటన చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఇదే క్రమంలో వంగర కేంద్రంగా 'పి.వి. నరసింహారావు జిల్లా' ఏర్పాటు చేయాలని ప్రజలు ధర్నాలు చేస్తున్నారు. పరిపాలనను సులభతరం చేసేలా జిల్లాల పునర్విభజన ఉంటుందని ప్రభుత్వం పేర్కొంటోంది.తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజన వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలన్న డిమాండ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయిహుస్నాబాద్ నియోజకవర్గంలోని జిల్లెలగడ్డలో అర్బన్ పార్కుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వం ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో కలిపిందని ఆయన విమర్శించారు. భౌగోళికంగా, పరిపాలనా పరంగా హుస్నాబాద్ ప్రజలకు కరీంనగర్‌తోనే విడదీయలేని అనుబంధం ఉందని గుర్తు చేశారు. శాస్త్రీయ పద్ధతిలో జిల్లాల సరిహద్దుల మార్పులు చేపట్టినప్పుడు హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడం ఖాయమని ఆయన భరోసా ఇచ్చారు. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీని ఇప్పుడు ముఖ్యమంత్రిగా అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.ఇటీవల అసెంబ్లీ వేదికగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాల పునర్వ్యవస్థీకరణపై చేసిన ప్రకటన ఈ చర్చకు మరింత బలాన్ని చేకూర్చింది. గతంలో రాజకీయ లబ్ధి కోసమే చిన్న జిల్లాలను ఏర్పాటు చేశారని.. దీనివల్ల పాలనలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. జనాభా, విస్తీర్ణం, ప్రజల సౌకర్యాన్ని బట్టి జిల్లాల సరిహద్దులను సవరించేందుకు ఒక నిపుణుల కమిటీని వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందిహుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపడంతో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా అశాస్త్రీయంగా విడిపోయిన మరికొన్ని మండలాలను పాత జిల్లాల్లో చేర్చాలని విజ్ఞప్తులు అందుతున్నాయి. ప్రభుత్వం వీటిని క్షుణ్ణంగా పరిశీలించి మున్సిపల్ ఎన్నికల లోపే ఒక స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. సర్వాయి పాపన్న పార్క్: జిల్లెలగడ్డ అర్బన్ పార్కుకు చారిత్రక నేపథ్యం ఉన్నందున దానికి 'సర్వాయి పాపన్న అర్బన్ పార్క్' అని పేరు పెట్టాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులతో పాటు ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన సాగించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా.. జిల్లాల పునర్వ్యవస్థీకరణ వార్తల నేపథ్యంలో మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు జన్మస్థలమైన వంగరను కేంద్రంగా చేసుకుని 'పి.వి. నరసింహారావు జిల్లా'ను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా బలంగా వినిపిస్తోంది. హుజూరాబాద్ లేదా ఇతర సమీప ప్రాంతాలను కలిపి ఆయన పేరుతో జిల్లాను ప్రకటించాలని ఇప్పటికే పలు ప్రాంతాల్లో ధర్నాలు, ఆందోళనలు జరుగుతున్నాయి.జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ మొదలైతే హుస్నాబాద్ మార్పు అనేది ఒక ఆరంభం మాత్రమే అవుతుందని.. మరిన్ని జిల్లాలు, మండలాల సరిహద్దుల్లో భారీ మార్పులు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# టాస్క్ ఫోర్స్ సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం

## విధి నిర్వహణ లో అప్రమత్తంగా ఉండాలి

## ప్రలోభాలకు లోనుకావద్దు

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ లో భాగంగా టాస్క్ ఫోర్స్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ఆయన సోమవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎర్రచందనం సంపదను పరిరక్షించడంలో టాస్క్ ఫోర్స్ మంచి ఫలితాలను సాధించిందని, దీనిపై సీఎం స్థాయిలో కితాబులు అందుకున్న విషయాన్ని గుర్తుచేశారు. స్మగ్లర్లు నుంచి సిబ్బందికి ప్రలోభాలు వస్తుంటాయని, అటువంటి వాటికి లొంగరాదని హెచ్చరించారు. అలాంటి వారు ఉద్యోగాలను పోగొట్టుకుని, వీధిన పడే పరిస్థితికి లోనవుతారని గుర్తు చేశారు. క్రమశిక్షణతో తమ విధులు నిర్వహించి టాస్క్ ఫోర్స్ కు మంచి పేరు తీసుకుని రావాలని ఉద్బోధించారు. ఈ సమావేశం లో ఎఎస్పీ జె. కులశేఖర్, డీఎస్పీలు . శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్, ఆర్ఐ సాయి గిరిధర్, సీఐ ఖాదర్ భాషా, ఎస్ఐ సీహెచ్ రఫీ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం జాతర ఫుల్ షెడ్యూల్



వరంగల్, జనవరి 13, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రంగం సిద్ధమైంది. జనవరి 29న సమ్మక్క దేవత గద్దెపై ప్రతిష్ఠించబడటంతో పాటు, భక్తుల మొక్కుల సమర్పణ, దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సమయం దగ్గర పడుతోంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామం వనదేవతల రాక కోసం ముస్తాబవుతోంది. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మల మహా జాతర గడియలు సమీపిస్తుండటంతో అటవీ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నాలుగు రోజుల పాటు అశేష జనవాహిని మధ్య జరిగే ఈ మహా ఉత్సవానికి ఇప్పటికే పూజారులు ముహూర్తాలు ఖరారు చేశారు.

జాతర కీలక ఘట్టాలు.. పూర్తి షెడ్యూల్ ఇదే..

మహా జాతరకు రెండు వారాల ముందు నుంచే మేడారంలో ఆచార వ్యవహారాలు మొదలవుతాయి.

జనవరి 14 గుడిమెలిగే పండగ: దేవతలకు ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

జనవరి 21న మండమెలిగే పండగ: జాతర విజయవంతం కావాలని కోరుతూ పూజారులు దేవతలను ప్రార్థిస్తారు. ఈ రెండు పండుగలు ముగియడంతోనే మేడారంలో జాతర వాతావరణం పీక్ స్టేజ్‌కు చేరుకుంటుంది. వనదేవతలు గద్దెలకు చేరుకునే క్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సాగుతుంది.

జనవరి 27: మహబూబాబాద్ జిల్లా నుంచి పగిడిద్దరాజు, కన్నెపల్లి నుంచి జంపన్న మేడారానికి పయనమవుతారు.

జనవరి 28: కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరుతారు.

జనవరి 29 (కీలక ఘట్టం): చిలుకలగుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క దేవతను పూజారులు తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. ఈ సమయంలో భక్తుల పూనకాలు, శివసత్తుల విన్యాసాలతో అడవి దద్దరిల్లుతుంది.

జనవరి 30: భక్తులు సమర్పించే నిలువెత్తు బంగారం (బెల్లం) మొక్కులతో గద్దెలు నిండిపోతాయి.

జనవరి 31: దేవతల వనప్రవేశంతో జాతర ముగుస్తుంది.

ఫిబ్రవరి 4న నిర్వహించే తిరుగువారం పండుగతో ఉత్సవాలు అధికారికంగా సమాప్తమవుతాయి.

ప్రభుత్వ ఏర్పాట్లు – అభివృద్ధి పనులు

ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు.

# వీరత్వానికి మారుపేరు వడ్డే ఓబన్న

రాయచోటి, వీరత్వానికి మారుపేరు వడ్డే ఓబన్న గారని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటిలోని శ్రీకాంత్ రెడ్డి కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఆయన చరిత్ర చిరస్మరణీయం, జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం సాగించిన వారి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరమూ కృషి చేయాలన్నారు. బలహీన వర్గాలకు గత జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన వడ్డే ఓబన్న గారి విగ్రహాన్ని త్వరగా రాయచోటి లో ఏర్పాటు చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.రామాపురం మండలం చిట్లూరు గ్రామ పంచాయతీ చెరువుముందరపల్లెకు చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకుడు మార్పురి ఆదిరెడ్డి కుమారుడు రామచంద్రారెడ్డి ఇటీవల టీడీపీ వర్గీయుల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి రామచంద్రారెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అయోధ్యపురం పవన్ కుమార్‌రెడ్డి, రామాంజుల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సగినాల శివశంకర్, మజ్జిగ రామిరెడ్డి, మజ్జిగ సుబ్బారెడ్డి, మార్పురి చెన్నకృష్ణారెడ్డి, అవటాల రామకృష్ణారెడ్డి, అవటాల ప్రకాష్‌రెడ్డి, గాలివీటి మహేశ్వరరెడ్డి, బత్తల వెంకరమణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.లక్కిరెడ్డిపల్లెచింతకుంట వాండ్లపల్లె కు చెందిన వైస్సార్సీపీ నాయకుడు మధుసూదన్ రెడ్డి కుమార్తె నిచ్చితార్థ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి లు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, లక్కీరెడ్డిపల్లి ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, శ్రీధర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చాన్ బాష, జాకీర్, సభాపతి నాయుడు, నాగ శేషారెడ్డి, విష్ణు రెడ్డి, తదితరులు ఉన్నారు.సంబేపల్లె మండలం నాగిరెడ్డిగారిపల్లె గ్రామం, మొటుకు వాండ్లపల్లెకు చెందిన విశ్రాంత కోఆపరేటివ్ బ్యాంకు డివిజనల్ అధికారి, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు మొటుకు రెడ్డిశేఖర్ రెడ్డి అందించిన సేవలు ఎన్నటికీ మరువలేనివని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి కొనియాడారు. మొటుకు వాండ్లపల్లె లో నిర్వహించిన రెడ్డిశేఖర్ రెడ్డి దశదిన కర్మకాండలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం, అలాగే వైఎస్ఆర్ సీపీ పార్టీ బలోపేతం కోసం మొటుకు రెడ్డిశేఖర్ రెడ్డి అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాగారంజాన్ వలీ, రామ్‌నాథ్ రెడ్డి తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.దుద్యాల గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకుడు యర్రపు రెడ్డి బసిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి లు అన్నారు. సంబేపల్లె మండలం దుద్యాల గ్రామం పొట్రెడ్డిగారి పల్లెలో నిర్వహించిన బసిరెడ్డి దశదిన కర్మకాండ కార్యక్రమంలో వారు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా బసిరెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. గ్రామ అభివృద్ధికి బసిరెడ్డి చేసిన సేవలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని , పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.


వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి, స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, అఖిల భారత పంచాయతీ రాజ్ కార్యదర్శి చిదంబర్ రెడ్డి, పార్లమెంటరీ రాష్ట్ర కార్యదర్శి గొర్ల ఉపేంద్రా రెడ్డి , మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి,గొర్ల రమేష్ రెడ్డి, రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనంద రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వీరబల్లె ఎంపిపి రాజేంద్ర నాధ రెడ్డి, మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వైస్ ఎంపిపి మిసాల ఆంజనేయులు, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి, నాయకులు వివి ప్రతాప్ రెడ్డి,అన్నారెడ్డి, మాజీ సర్పంచ్ దేవపట్ల వెంకట్రామిరెడ్డి , మాజీ డిసిసీబీ డైరెక్టర్ సేత్ వెంకట్రామిరెడ్డి, చింతల జనార్దన్ రెడ్డి, రెడ్డికుమార్ రెడ్డి, పిచ్చిరెడ్డి,నాగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి లతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతిలో ల్యాంగ్ పూలింగ్ ప్రక్రియ వేగవంతం

అమరావతి రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది.పెదకూరపాడు మండలం కర్లపూడి – లేమల్లెలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి రైతుల నుంచి అంగీకార పత్రాలను మంత్రి స్వీకరించారు. కాంపిటెంట్ అథారిటీ.. గ్రామంలో 2654 ఎకరాలకు ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలో ల్యాండ్ పూలింగ్ కోసం గ్రామానికి వచ్చిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్‌కు రైతులు ఘన స్వాగతం పలికారు. తమ గ్రామాన్ని ల్యాండ్ పూలింగ్‌కు ఎంపిక చేసినందుకు సీఎం చంద్రబాబు , మంత్రి నారాయణకు అన్నదాతలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాసేవే మా లక్ష్యం

## ప్రజావాణిలో ప్రజలతో నేరుగా సంభాషించిన జిల్లా ఎస్పీ: సునిత రెడ్డి,




వనపర్తి పోలీసుల స్పందనతో ప్రజావాణిలో సమస్యలకు పరిష్కారం :సోమవారం ప్రజావాణిలో 15ఫిర్యాదుల స్వీకరణవనపర్తి జనవరి-12: ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 15మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 26 వినతులు.

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 26 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, ఆరు మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ అనిల్ కోరారు. చింతకాయల వీధిలోని మా ఇంటిపైకి చెట్టు వాలిపోయి ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, కైకల చెరువు, కోర్లగుంట ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజి కాలువల లీకేజీ అరికట్టాలని, కూరపాతీ రామచంద్ర నగర్ లో తెలుగుగంగ నీరు సరఫరా చేయాలని, డి. ఆర్. మహల్ రోడ్డులో అక్రమ నిర్మాణాలు అరికట్టాలని, కొరమేనుగుంట లో సి.సి. రోడ్లు ఏర్పాటు చేసి, తెలుగుగంగ నీరు సరఫరా చేయాలని, శ్రవణం వద్ద కాలువ నిర్మించాలని, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, శాంతినగర్ పార్కు ఓపెన్ చేసి, వాకింగ్ ట్రాక్ వద్ద దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# లష్కర్ జిల్లా సాధనకు లాయర్ల మద్దతు

సికింద్రాబాద్ లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, ఈనెల 17న నిర్వహించే శాంతియుత ర్యాలీకి సికింద్రాబాద్ సిటీ సివిల్ ఁ క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ అడ్వకేట్లు సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీ రోడ్ గాంధీ విగ్రహం వరకు అలాగే ఈనెల 17 జరగబోయే శాంతి ర్యాలీలో పాల్గొంటామని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గుంటి మల్లికార్జున్, సహాయ కార్యదర్శి టి. వినోద్ కుమార్, అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. అదేవిధంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బార్ కౌన్సిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# గాలిపటం ఎగరాల్సింది ఆకాశంలో అమాయక ప్రాణాల్లో కాదు: సజ్జనార్



హైదరాబాద్ గాలిపటం ఎగరాల్సింది ఆకాశంలోనే కానీ అమాయక ప్రాణాల్లో కాదని సీపీ సజ్జనార్ తెలిపారు. చైనీస్ మాంజా దారం తెగదు కానీ మనుషుల మెడలు, పక్షుల రెక్కలు తెగ్గోస్తుందని పేర్కొన్నారు. మీ క్షణికానందం మరొకరి ఇంట తీరని విషాదం కాకూడదని, నిషేధిత చైనీస్ మాంజా అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగని పండగలా జరుపుకోవాలని, ప్రాణాలు తీసి కాదని అధికారులు పేర్కొన్నారు.



# భీమన్న సన్నిధిలో రాజస్థాన్ రాష్ట్రంలోని సికార్ జిల్లా ఎస్పీ.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని మంగళవారం రోజున రాజస్థాన్ రాష్ట్రంలోని సికార్ జిల్లా ఎస్పీ ప్రవీణ్ నాయక్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని, కోడె మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఎస్పి దంపతులు ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కోడి పందాలు, జూదం నిర్వహించినా, పందెం బరులు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు

### కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



బద్వేలు  సంక్రాంతి పండుగ సందర్భంగా జూదం, కోడి పందాలు గుండాట తదితర  అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ  షెల్కే నచికేత్ విశ్వనాథ్  హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కోడిపందేలు, జూదం జరిగే అవకాశమున్న అనుమానిత ప్రాంతాల్లో అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచడం జరుగుతుందని, వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్.పి తెలిపారు.జూదం, కోడి పందేలు, గుండాట, అక్రమ మద్య విక్రయాలు, మద్యం అక్రమ రవాణా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పైన కఠినంగా వ్యవహరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోడి పందేల బరులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గల పోలీసు అధికారులు, సిబ్బంది జూదం, కోడి పందాలు చట్టరీత్యా నిషేధం అని తెలియజేస్తూ అటువంటి  అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కోడి పందేల నిర్వహణ వేదికలకు ఎవరైనా తోటలు, స్థలాలు ఇస్తే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్.పి హెచ్చరించారు.  జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా కోడి పందేలు జరుగుతున్నా, జరిగే వీలున్నా వెంటనే డయల్ - 112 కు ఫోన్ చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగా గుర్తించి తనిఖీలు, దాడులు నిర్వహించనున్నట్లు ఎస్.పి తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న పోలీసు అధికారుల కు దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని జిల్లా ఎస్.పి  షెల్కే నచికేత్ విశ్వనాథ్  తెలిపారు.

## రేవంత్‌రెడ్డిది అహంకారమా.. అజ్ఞానమా..?

### ట్రాఫిక్ చలాన్‌లను నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి వసూలు చేయాలన్న దానిపై మండిపడ్డ దాసోజు



హైదరాబాద్ జనవరి 13 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రాఫిక్ చలాన్‌లను ఆటోడెబిట్ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి వసూలు చేయాలని సీఎం పోలీసులకు సూచించడంపై ఆయన మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి కనీస రాజ్యాంగ స్ఫూర్తి లేదు, అవగాహన లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి మాట అంటే ఆదేశమని, అలాంటి ఆదేశానికి చట్టబద్ధత, నియమనిబద్ధత ఉండాలని శ్రవణ్ చెప్పారు. సీఎం స్థాయి వ్యక్తి ఏదిపడితే అది మాట్లాడటం కరెక్టు కాదని, అలా మాట్లాడితే ఆ వ్యక్తి జోకర్‌గా మిగిలిపోతారని అన్నారు. రేవంత్‌రెడ్డి జోకర్‌లా ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదని, ఆయనది అహంకారమా, అజ్ఞానమా, అమాయకత్వమా..? తెలియదని వ్యాఖ్యానించారు.తాము అధికారంలోకి ట్రాఫిక్ చలాన్‌లపై 50 శాతం డిస్కౌంట్ ఇస్తమని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి ఆటోడెబిట్ ద్వారా చలాన్‌లను వసూలు చేయాలని సూచించడం దారుణమని అన్నారు. ఆటోడెబిట్ ద్వారా ట్రాఫిక్ చలాన్‌లను వసూలు చేయాలనే నిర్ణయంతో సీఎం.. విచ్చలవిడి అవినీతికి, దోపిడీకి తెరలేపారని ఆరోపించారు.

## హరి హలీవ్ సురక్షిత ప్రయాణమే మన లక్ష్యం కార్యక్రమం ప్రారంభించిన వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.

### వట్టెంల గ్రామంలో రోడ్డు భద్రతపై విలేజ్ లెవెల్ మీటింగ్ నిర్వహణ, ఎస్సై వెంకట్రాజం.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** హరివ్ అలీవ్ అనే దీంతో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్







శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలని సందేశాన్ని ఈ టీం స్పష్టం చేస్తుందని , అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం అంటే కారణాలవల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరం. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాలు వాహనదారులు సీటు బెల్టు వినియోగించాలి. వేగ పరిమితులను గౌరవించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చు. హరివ్ అలీవ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదు, అది ఒక జీవన విధానం. మన చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు అపారమైన నష్టం కలిగించవచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని యువతకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వట్టెంల గ్రామ సర్పంచ్ రంగు వెంకటేశం గౌడ్, ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల పునర్విభజన కమిషన్ చైర్మన్ గా సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జిని నియమించాలి

### జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటును స్వాగతించిన లోక్ సత్తా పార్టీ.

### పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల పెంపు తర్వాతనే రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన చేపట్టాలి.

### లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు -తుమ్మనపల్లి శ్రీనివాసు



హైదరాబాద్ జనవరి 13;పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్ధం లక్ష్యంగా జిల్లాల పునర్విభజన చేపట్టాలని అందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటును లోక్ పార్టీ స్వాగతిస్తుందని చైర్మన్ గా సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ను నియమించాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు డిమాండ్ చేశారు. ఈరోజు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది లోపు దేశవ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు మరియు పునర్విభజన జరుగనున్నందున గత ప్రభుత్వం చేసిన పొరపాట్లనే ఈ ప్రభుత్వం కొనసాగించకుండా పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన అనంతరమే చేపట్టాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా ఎలాంటి శాస్త్రయత, హేతుబద్ధత పాటించకుండానే జిల్లాల ఏర్పాటు ఆభాసు పాలైందని ఆయన అన్నారు. జిల్లాల జనాభా, విస్తీర్ణంలను పరిగణన లోనికి తీసుకోకపోవడం వలన పాలన అస్తవ్యస్థ మైందని ఇకనైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలని లేనిపక్షంలో ప్రభుత్వమే పూర్తి భాద్యత వాహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## మోసపూరిత చర్యలను ఆపండి.. అమెరికాకు ఇరాన్ (స్ట్రాంగ్ వార్నింగ్



న్యూ డిల్లీ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సంక్షోభం వేళ ఇరాన్  పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఇరాన్‌తో వాణిజ్యం చేసే అన్ని దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ  తీవ్ర హెచ్చరికలు చేశారు. అమెరికా తన మోసపూరిత చర్యలను, నమ్మక ద్రోహులైన కిరాయి వ్యక్తులపై ఆధారపడటాన్ని తక్షణమే నిలిపి వేయాలని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఖమేనీ ఓ పోస్టు పెట్టారు.'ఇరాన్ శత్రువులకు భయపడదు. ఈ విషయాన్ని చాలా సార్లు చాటిచెప్పాం. ఇప్పటికైనా అమెరికా రాజకీయ నాయకులు మోసపూరిత చర్యలను తక్షణమే ఆపేయాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి వ్యక్తులపై ఆధారపడటాన్ని ఆపేయాలని హెచ్చరిస్తున్నాం. ఇరాన్ బలమైన, శక్తిమంతమైన దేశం. ఇరాన్ ప్రజలు చాలా చైతన్యవంతులు. వారికి శత్రువు ఎవరో తెలుసు. వారిని ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు' అని ఖమేనీ హెచ్చరించారు.

## గిగ్ వర్కర్లపై "పది నిమిషాల డెలివరీ" వంటి నిబంధనలను తొలగింపు ప్రజాస్వామ్య విజయం



హైదరాబాద్ జనవరి 13;గిగ్ వర్కర్లపై అన్యాయంగా అమలు చేస్తున్న "పది నిమిషాల డెలివరీ" వంటి నిబంధనలను తొలగించడాన్ని ప్రజాస్వామ్య విజయంగా టీపీసీసీ లేబర్ వింగ్ ఇన్‌చార్జ్, వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి జగదీశ్వరావు అభివర్ణించారు.దేశవ్యాప్తంగా సాగిన గిగ్ వర్కర్ల పోరాట ఫలితంగానే ఈ మార్పు సాధ్యమైందని తెలిపారు. గిగ్ వర్కర్ల హక్కులు, భద్రత కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాటం చేస్తుందని అన్నారు.గిగ్ వర్కర్ల హక్కులు, భద్రత, గౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ  మరియు శ్రీ రాహుల్ గాంధీ పోరాటం చేస్తోందని ఆయన గుర్తు చేశారు. కార్పొరేట్ల ప్రయోజనాలకే ఉపయోగపడే విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సాగిన పోరాటమే ఈ విజయానికి కారణమని తెలిపారు.

## గుత్పా గ్రామంలో వెల్నెస్ హాస్పిటల్స్ ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డ్ పంపిణి



నిజామాబాద్ జనవరి 13  నిజామాబాద్ జిల్లా ఆలూరు మండలం గుత్పా గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డ్ కార్యక్రమం గుత్పా గ్రామంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్  సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వెల్నెస్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ బృందం ద్వారా గుత్పా గ్రామ ప్రజలకు ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డులు నమోదు చేయబడాయి. ఈ హెల్త్ కార్డుల ద్వారా కుటుంబాలు వివిధ వైద్య సేవలను ప్రత్యేక రాయితీలతో పొందగలుగుతాయి.ఈ కార్యక్రమాన్ని వుమెన్ రైట్స్ పి.ఆర్.ఏ. ప్రమోద్ పర్యవేక్షణలో నిర్వహించారు గుత్పా ప్రజలు వెల్నెస్ హాస్పిటల్స్‌కు, అలాగే గ్రామ నాయకత్వానికి ఈ ప్రజాప్రయోజనకరమైన ఆరోగ్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజారోగ్యంపై వెల్నెస్ హాస్పిటల్స్ నిబద్ధతకు ఇది మరో నిదర్శనంగా నిలిచింది.

# సంక్షోభంలో జీవవైవిధ్యసంపద- డాక్టర్ భారత రవీందర్

## సైన్స్ రచయిత పర్యావరణనిపుణుడు



హైదరాబాద్ జనవరి 13 ( ); ప్రకృతిలో ఏ జీవి ఒంటరిగా జీవించలేదు . ప్రతి ప్రాణి తన చుట్టూ ఉన్న పరిసరాలపై , ఇతర జీవరాశులపై ఆవాసం ఆహారం ప్రత్యుత్పత్తిల కోసం ఆధారపడుతుంది . ప్రకృతిలో మానవునితో సహా జీవులన్నీఎన్నో భేదాలను కలిగి ఉండి కూడా పరస్పరాధారిత జీవనం గడుపుతాయి . జీవులలో గల భేదాలన్నిటిని కలిపి జీవవైవిధ్యం ( బయో డైవర్సిటి ) అని పిలుస్తారు . ఇది భవిష్యత్ తరాలకు ఉమ్మడి ఆస్థి. మానవునికి ఆహారం ఆరోగ్యంలతో పాటు ఆర్థిక సామజిక నైతిక రసాత్మాక విలువలను పెంపోందిస్తుంది.నేడు అభివృద్ధి ఆధునికత సాంకేతికతల పేరుతో మానవుడు మితిమీరిన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతిలోని వివిధరకాలైన జీవుల వినాశనానికి పాల్పడుతున్నాడు . భూమిపై విపరీత వాతావరణ మార్పులు , భూతాపం , భూఅతిచల్లదనం , భారి అగ్నిపర్వతాల పేలుడు , గ్రహశకలాలు డీకోట్టడం వంటి కారణాల వల్ల ఇప్పటికే భూమిపై సుదీర్ఘ కాలవ్యవధులలో ఐదు మహాజీవ అంతర్ధాన సంఘటనలు జరిగాయి. ఈ సాముహిక జీవవినాశన ప్రక్రియలలో భూమిపై గల జీవులలలో ప్రతిసారి మూడొంతులకు పైగా జీవులు కనుమరుగు అయినాయి . సుమారు 66 మిలియన్ సంవత్సరాల క్రితం జరిగిన ఐదవమహావిలుప్తంలో డైనోసార్లు అంతరించి పోవడం అనేది భూమిపై సమీపకాలంలో జరిగిన సాముహిక జీవవినాశన సంఘటన . ఇప్పుడు మనం హాలోసీన్ అంతర్ధానంగా పిలిచే అరవ మహాజీవ అంతర్ధానప్రక్రియలో జీవిస్తున్నామని జీవవైవిధ్యంపై అద్యయనం చేస్తున్న అమెరికన్ ఆవరణ శాస్త్రవేత్త రాబర్ట్ కోవి తాజాగా పేర్కొన్నాడు . మానవుని మతిమాలిన ప్రకృతి విరుద్ద చర్యలే దీనికి కారణమని ఆందోళన వ్యక్తం అవుతున్నది . భూమిపై సమస్త జీవుల సంరక్షణ , ప్రజలలో జీవవైవిధ్య అవగాహనా కార్యక్రమాల అమలుకు ప్రతి సంవత్సరం మే 22 న అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం ( ఇంటర్నేషనల్ డే ఆఫ్ బయో డైవర్సిటీ ) నిర్వహించాలనే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం మేరకు ప్రపంచ దేశాలు జీవవైవిధ్య సంరక్షణకు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి . గత ఏడాది ప్రణాళికలో భాగం అవ్వండి అనే ప్రధాన ఇతివృత్తంతో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంను నిర్వహించినాయి . ఈ సంవత్సరం 2025 మే 22 అంతర్జాతీయజీవవైవిధ్య దినోత్సవం ను పురస్కరించుకొని ' ప్రకృతితో సామరస్యం మరియు స్థిరమైన అభివృద్ధి ' అనే నినాదంతో ప్రపంచదేశాలన్నీ నిర్వహించుకొంటున్నాయి . 2024 అక్టోబర్ లో కొలంబియాలో పాజ్ కాన్ లా నేచురా లేజా ( ప్రకృతితో శాంతి ) అనే నినాదంతో అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు ( కాప్-16 ) జరిగింది . జీవవైవిధ్యం స్థిరమైన భూమినిర్వహణ ఎడారీకరణ అంశాలు ప్రధానఎజెండాగా 2025 లో ఆర్మేనియాలో యూఎన్ఓ అధ్వర్యంలో అంతర్జాతీయ జీవవైవిధ్య రోడ్ మ్యాప్ సదస్సు ( కాప్-17 ) జరుగనున్నది . వాతావరణ మార్పులు పరజతుల దాడి సహజవనరుల అతిదోపిడి కాలుష్యం పట్టణీకరణ అడవుల నరికివేత అను అంశాలు జీవవైవిధ్య సంక్షోభానికి ప్రధాన చోదకాలుగా పనిచేస్తాయని పర్యావరణవేత్తలు స్పష్టం చేస్తున్నారు .

సంక్షోభంలో జీవవైవిధ్యం : భూమిపై సుమారు 54 లక్షల క్రితం జరిగిన కేంబ్రియన్ పేలుడు ద్వారా జీవవైవిధ్యవృద్ధి వేగవంతమైంది . ప్రస్తుతం భూమిపై పై సుమారు 1 కోటి 40 లక్షల జాతులున్నట్లు శాస్త్రవేత్తల అంచనా . వీటిలోఇప్పటివరకు సుమారు 80 లక్షల జాతులు మాత్రమే గుర్తించబడినవి . భూమిపై అసాధారణ వాతావరణ మార్పులు వరదలు తీవ్రమైన తుఫానులు భూతాపం పారిశ్రామికీకరణ మైనింగ్, విచ్చలవిడిగాఅడవుల నరికివేత , కొన్ని ప్రాంతాల్లో అతిచల్లధనం అంటువ్యాధులతో పాటు అధిక జనాభా మరియు అధికసాగుబడి అను అంశాలు జీవవైవిధ్యం దెబ్బతినడానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చును . ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 10 వేల జీవజాతులు అంతరించిపోతున్నట్లు ప్రముఖ అమెరికన్ సోషియో బయాలజిస్ట్ డాక్టర్ ఎడ్వర్డ్ ఓ విల్సన్ పేర్కొన్నారు .19వ శతాబ్దంతో పోలిస్తే ఒక్క 20 వ శతాబ్దంలోనే దాదాపు 543 సకశేరుక జాతులు కనుమరుగయినట్లు పరిశోధనా ఫలితాలు వెల్లడిస్తున్నాయి . గత 50 ఏండ్ల కాలం నుండి సకశేరుకాలు సగటున 69 మేరకు తగ్గిపోయాయని ప్రస్తుతం 35 వేల జాతులు అంతరించే దశలో ఉన్నాయని వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ తన తాజా లివింగ్ ప్లానేట్ రిపోర్ట్ లో తెలిపింది . భారతదేశం ప్రపంచ భూభాగంలో 2.4 శాతం మాత్రమే కలిగిఉంది . కానీ జీవవైవిధ్యంలో 8.1 శాతం కలిగిఉంది . కావున మనదేశం ప్రపంచంలోని 12 మెగా జీవవైవిధ్య దేశాలలో ఒకటిగా ఉంది .ఇప్పటివరకు సుమారు18లక్షలజీవజాతులు గుర్తించబడ్డాయని గణాంకాలు చెబుతున్నాయి . ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జీవవైవిధ్య సంపన్నత ఉన్న 35 గ్లోబల్ హాట్ స్పాట్లలో మన దేశంలో పశ్చిమకనుమలు , హిమాలయాలు , ఇండో - బర్మన్ ప్రాంతం మరియు నికోబార్ దీవులు అను 4 హాట్ స్పాట్లు ఉన్నాయి . ఆదివాసులైన గిరిజనులు కొండజాతి ప్రజలు ఎక్కువగా ఉన్న మేఘాలయ నాగాలాండ్ , మిజోరాం అరుణాచల్ ప్రదేశ్ లలో జీవవైవిధ్యం ఎక్కువగా పదిలంగా ఉన్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి . జీవవైవిధ్యంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ - 2021 నివేదిక ప్రకారం మనదేశంలో 1 లక్షకు పైగా జంతుజాతులు 55 వేలకు పైగా మొక్కల జాతులు ఉన్నాయి . 70 చేపలు అంతరించే దశలో 57 ఉభయచరాలు కనుమరుయ్యే దశలో 7 పక్షులు అంతరించే దశలో ఉన్నాయని, ప్రతి ఏటా 1500 వృక్ష జాతులు పలు కారణాలతో చనిపోతున్నాయని నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ పేర్కొంది . ఇండియన్ రెడ్ డాటా లిస్ట్ 2021-22 ప్రకారం మనదేశంలో పులి సింహం చిరుత ఒంటికొమ్ము రైనో గబ్బిలం డోడో పక్షి నెమలి రివర్ డాల్ఫిన్ రెడ్ పాండా రాబందు ఏనుగు పిచ్చుక రాక్ క్యాట్ ఎగిరేఉడుత సాలీడు ఎలుగుబంటి అడవికోతి గబ్బిలాలు తదితర జంతువులు మరియు వేప సైకస్ క్లేవియర్ , ఆర్కిడ్ చెట్లు తదితర జీవులు సమీప భవిష్యత్తులో అంతరించే దశలో ఉన్నాయి . జీవవైవిధ్య పరిరక్షణ కోసం ప్రాజెక్ట్ టైగర్ , చిరుత పునరావాసం , ప్రాజెక్ట్ ఎలిఫెంట్ ప్రాజెక్ట్ లయన్ బిగ్ క్యాట్ అలయెన్స్ ప్రాజెక్ట్ డాల్ఫిన్ మరియు మిష్టి వంటి ఎన్నో పతకాలను చట్టాలను అమలు చేస్తూ మనదేశం ప్రపంచదేశాల్లో ముందున్నది .

జీవసంరక్షణలో భవిష్యత్ దృక్పధం : జీవవైవిధ్య పరిరక్షణ కోసం రియోడిజనిరో సదస్సు-1992 మొదలు కున్మింగ్-మాంట్రియల్ సదస్సు-2022 వరకు నిర్దేశించుకున్న 23 కార్యాచరణ లక్ష్యాలలో ఏవి కూడా ఇప్పటి వరకు పూర్తిస్థాయిలోనెరవేరలేదు. 2030 నాటికి భూభాగం సాధారణజలాలు తీరప్రాంతాలు సముద్రాలలో కనీసం 30 శాతాన్ని పూర్తి స్థాయిలో పరిరక్షించేందుకు కాప్-15 సదస్సులో ఆమోదించిన ' 30 బై 30 ప్రణాళిక ' ను ఖచ్చితంగా అమలుపరచాలి . 2050 నాటికి పూర్తి లక్ష్యాలను సాధించాలి . 2024 లో జరిగిన అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు ( కాప్-16 )లో గత ఫ్రేమ్ వర్క్ లోని లక్ష్యాల సాధనకు నడుంకట్టాలి . అత్యధిక కర్బన ఉద్గారీత ధనిక దేశాలు పేదదేశాలకిచ్చే 200 బిలియన్ల యూఎస్ డాలర్ల ఆర్థిక సహాయం సముద్రంలో చుక్క అని అభివృద్ధి చెందుచున్న దేశాలు పెదవి విరుస్తున్నాయి . కావున ఆర్థిక సాయాన్ని భారీగా పెంచాలి . బయో డైవర్సిటి ఇన్ఫర్మేషన్ ఫెసిలిటి ద్వార ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీవవైవిధ్య డేటాను సమగ్రపరచడానికి మరియు విశ్లేషించడానికి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీని వినియోగించాలి . అంతరించే జాతులను సంరక్షించడానికి రక్షిత ప్రాంతాలలో ఏఐ-ఆధారిత నిఘావ్యవస్థలను ఏర్పాటుచేయాలి . వ్యాస రచయిత : డాక్ట భారత రవందర్ ( 9912536316 )

## రోడ్డు భద్రత వారోత్సవాలాలో భాగంలో

## అరివ్..అలైవ్ కార్యమానికి విశేష స్పందన





హైదరాబాద్ జనవరి 13 ;నగర పోలీస్ కమీషనర్ సజ్జనార్ ఆదేశాల మేరకు కాచిగూడ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలిసుల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటినుండి బయటికి వెళ్ళినవారు క్షేమంగా తిరిగి రావాలిఅనే (అరివ్..అలైవ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, , పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాచిగుడా ట్రాఫిక్ సి ఐ కౌశిక్ మాట్లాడుతూ ప్రతి ఒక వాహనదారుడు ఉదయం ఇంటి నుండి బయలు దేరి తిరిగి వచ్చే వరకు ఇంట్లో వాలంతా ఎదురు చూస్తారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్లో మాట్లాడకూడదు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదు. ఒక వేళ ఆలా చేస్తే కేసులు నమోదు అవుతాయి మరి జైలు కు వెళ్ళాలన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ యువత చెడు దారిన వెళ్లకుండా ఉండాలని, హెల్మెట్ తప్పక వాడా లని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ అధికారులు వీరమళ్ళు ,ట్రాఫిక్ ఎస్ ఐ శ్రీకాంత్, లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ శ్రీకాంత్, స్థానిక బస్తినాయకుడు సొల్మన్ తదితరులు పాల్గొన్నారు.


## సంక్రాంతి పండుగ రోజు గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు

## పంచాయతీలకు రూ.277 కోట్ల నిధుల విడుదల



హైద్రాబాద్ జనవరి 13 ;సంక్రాంతి పండుగ రోజు గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ రూ.277 కోట్ల నిధుల విడుదలకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులు పంచాయతీలకు రూ.277 కోట్ల నిధులను వెంటనే విడుదల చేశారు. ప్రజాభవన్‌లో ఆర్థిక శాఖ అధికారుల ముఖ్యసమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సంక్రాతి శు భాకాంక్షలు తెలిపారు.

## మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్ వెంకటస్వామికి నిరసన



మంచిర్యాల జనవరి 13 మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్ వెంకటస్వామికి నిరసన సెగ తగిలింది. తమ ప్రాంత సమస్యలపై క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు మంత్రిని నిలదీశారు. ముఖ్యంగా రహదారి పనులు కూడా చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా ఒక్క అభివృద్ధి పని కూడా కనిపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు.స్థానికుల ప్రశ్నలతో మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్ర అసహనానికి గురయ్యారు. సమస్యలపై నిలదీసిన ప్రజలతోనే మంత్రి వివేక్‌తో పాటు డీసీసీ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి దురుసుగా ప్రవర్తించారు. రహదారి అవసరమైతే ప్రభుత్వాన్ని అడుక్కోండంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. తమ సమస్యల గురించి వినకుండా, దురుసుగా వ్యవహరించారంటూ మంత్రి వివేక్ తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

## ఇంటినుండి వెళ్ళినవారు భద్రంగా ఇంటికి చేరండి

## చిల్కల్గుడా ట్రాఫిక్ పోలీస్ ల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహనా కార్యక్రమం




హైదీరాబాద్ (చిల్కల్గుడా);జనవరి 13 ;నగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మంగళవారం చిల్కల్గుడా ట్రాఫిక్ పోలీస్ ల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహనా కార్యక్రమం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. జగన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కార్పొరేటర్ హేమ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జగన్ రెడ్డి మాట్లాడుతూ మనం రోడ్డు పైన వెళుతునమంటే నలు వైపులా గమనించాలి, మద్యం తాగి వాహనాలు నడుపవద్దు, సిగ్నల్స్ ను అతిక్రమించవద్దు ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడుపవద్దు అలాగే పాదచారులు కూడా ఫోన్ మాట్లాడుతూ నడువవద్దని సూచించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన దారుడు తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టు కొని క్షేమంగా గమ్యం చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ దుర్గారెడ్డి, మరియు ఆటో డ్రైవర్లు. పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# మారనున్న వేములవాడ పట్టణ రూపురేఖలు

**మల్లారం చౌరస్తా నుండి సాయి రక్ష వరకు డివైడర్ల నిర్మాణం.**
**వేములవాడలో సుందరీకరణ పనులకు 2.60 కోట్లతో సెంట్రల్ లైటింగ్ కు శంకుస్థాపన.**
**ముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధిలో దూసుకుపోతున్న వేములవాడ, ప్రభుత్వ విప్ ఆది.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు ముందు పడింది. వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డు చౌరస్తా నుండి జగిత్యాల బస్టాండ్ సాయి రక్ష వరకు సుమారు రెండు కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూతన డివైడర్ల నిర్వహణము మరియు సెంట్రల్ లైటింగ్ పనులకు వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం రోజున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ఆధునిక వసతుల కల్పన, రహదారుల సుందరీ కరనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వ పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగానే ఈ సెంట్రల్ లైటింగ్ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే పట్టణానికి సరికొత్త శోభ రావడమే కాకుండా, ప్రజలకు మరియు రాజన్న భక్తులకు రాత్రి సమయాలలో రవాణా సౌకర్యం



మరింత మెరుగుపడుతుందని అన్నారు. వేములవాడను రాష్ట్రంలోని అత్యుత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# రాష్ట్రంలో రైస్ మిల్లులపై విజిలెన్స్ ఆకస్మిక దాడులు

**తనిఖీల్లో మొత్తం సుమారు 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయం**
**ప్రభుత్వ ఖజానాకు రూ.60 కోట్లకు పైగా నష్టంలెక్క తేల్చిన విజిలెన్స్ అధికారులు**



హైదరాబాద్ జనవరి 13 ప్రభుత్వ ధాన్యం మళ్లింపును అరికట్టేందుకు రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్ర వ్యాప్తంగా ఏక కాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. విజిలెన్స్ టీమ్ 8 బృందాలుగా విడిపోయి వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, నల్లగొండ, మహబూ బాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, కామారెడ్డి, నిజామాబాద్ మొత్తం 9 జిల్లాల్లో 19 రైస్ మిల్లులను తనిఖీ చేశారు. అందులో 14 మిల్లుల్లో భారీ ఎత్తున అక్రమాలు జరిగినట్లుగా నిర్ధారించారు. అదేవిధంగా మిగిలిన 5 మిల్లులకు నోటీసులు జారీ చేసి అబ్జ ర్వేషన్‌లో పెట్టారు. కాగా, తనిఖీల్లో భాగంగా మొత్తం సుమారు 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయమయ్యాయని, ప్రభుత్వ ఖజానాకు రూ.60 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని విజిలెన్స్ అధికారులు లెక్క తేల్చారు. ఇందులో నారాయణపేటలో రూ.15.91 కోట్లు, కామారెడ్డి, -నిజామాబాద్ జిల్లాల్లో రూ.19.73 కోట్లు, సూర్యాపేటలో రూ.19.32 కోట్లు, పెద్దపల్లిలో రూ.11.38 కోట్ల విలువైన ధాన్యం తక్కువగా ఉన్నట్లుగా పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల పరిధిలోని పూసాల గ్రామంలోని జానకీరామ ఇండస్ట్రీస్ మిల్లును ఏకంగా సీజ్ చేశా రు. గతంలో నేరాలకు పాల్పడిన మంథనిలోని మారుతి ఇండస్ట్రీస్‌పై క్రిమినల్ చర్యలు పూర్తి చేశారు. అక్రమాలకు పాల్పడిన మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా వారి లైసెన్సుల రద్దు చేసి బ్లాక్ లిస్టింగ్ పెడతామని, ధాన్యం రికవరీ కోసం పౌర సరఫరాల శాఖకు సిఫార్సు చేస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

# చైనా మాంజా తగలడంతో ఉప్పల్ స్టేషన్ పరిధిలో ఏఎస్సై నాగరాజు గొంతు కోసుకుని గాయం



హైదరాబాద్ జనవరి 13 ;సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనా మాంజా కారణంగా మరొకరు గాయపడ్డారు. ఉప్పల్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా తగలడంతో ఏఎస్సై నాగరాజు గొంతు కోసుకుపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావమైన ఏఎస్సైని వెంటనే ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్ స్వరూప్ నగర్‌లో ఉంటున్న నాగరాజు నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. ఎగ్జిబిషన్ డ్యూటీ కోసం ఉప్పల్‌లోని తన ఇంటి నుంచి బయల్దేరిన నాగరాజు సోమవారం సాయంత్రం బయల్దేరాడు. అదే సమయంలో పతంగుల చైనా మాంజా ఆయన మెడకు చుట్టుకుని గొంతు కోసుకుపోయింది. దీంతో తీవ్ర గాయమై.. రక్తస్రావం జరిగింది. ఇది గమనించిన స్థానికులు ఆయన్ను హుటాహుటిన ఎల్బీనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు రంగారెడ్డి జిల్లా మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా కారణంగా ఓ వృద్ధురాలు గాయపడింది. అల్మాస్‌గూడలో రోడ్డుపక్కన యాదమ్మ (70) అనే వృద్ధురాలు నడుచుకుంటూ వెళ్తుండగా కాలికి చైనా మాంజా చుట్టుకుంది. చైనా మాంజా తగలి కాలు కోసుకుపోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. గమనించిన స్థానికులు యాదమ్మను స్థానిక ఆస్పత్రికి తరలించారు. కాగా, చైనా మాంజా ప్రాణాల మీదకు తీసుకొస్తుందని.. దీనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బాధ్యత లేకుండా భావ ప్రకటన స్వేచ్ఛ వినియోగించరాదు: సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్ జనవరి 13);వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే వార్తల ప్రసారాన్ని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఖండించారు. ఐఎఎస్ అధికారిణుల పట్ల అసభ్యంగా రాయడం గర్హనీయమని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ సమాజానికి ప్రాణవాయువులాంటిదని పేర్కొన్నారు. రాజ్యాంగం పరిమితుల్లేని స్వేచ్ఛకు హామీ ఇవ్వలేదని తెలిపారు. భాధ్యత లేకుండా భావ ప్రకటన స్వేచ్ఛను వినియోగించరాదని స్పష్టం చేశారు. దుర్వినియోగం చేస్తే నియంత్రణా అదేస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు. భావ ప్రకటన స్వేచ్ఛ విషయంలో స్వీయ నియంత్రణ అవసరమని గుర్తు చేశారు. సమర్థంగా పని చేసే యువ అధికారిణుల పట్ల అమర్యాద తగదని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ పేరిట ఇతరుల వ్యక్తిత్వం దెబ్బ తీయకూడదని తెలిపారు. పురుషాధిక్య భావజాలంతో దుశ్చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు.




## మర్పల్లి కి,ఐసిడిఎస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ మళ్లీ రావాలి సాధన సమితి అధ్యక్షులు కుమారి వెంకటేశం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలంలో ఇంతకుముందు ఉన్న పూర్వ వైభవం మళ్లీ రావాలి మోమిన్ పేట్ లో ఉన్న ఐసిడిఎస్ ఆఫీస్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్, ఆఫ్కారి ఆఫీస్, అధికారులు చర్చించి మళ్లీ మర్పల్లికి యధావిధిగా ఈ అడ్మిని(స్టేషన్ అంతా మార్చాలని మర్పల్లి అంటేనే సెంటర్ ప్లేస్ బంటు వారం మండలానికి మోమినిపేట్ మండలానికి మధ్యలో ఉన్న మర్పల్లిలో ఈ ఆఫీసులో ఉంటే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది మర్పల్లి మండలానికి హుందాగా ఉంటుందని మళ్లీ మర్పల్లి పూర్వవైవం అధికారులు పెద్దలతో మాట్లాడల నీ సాధన సమితి అధ్యక్షులు కుమారి వెంకటేశం తెలిపారు

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం పుల్కల్ మండల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## పుల్కల్ మండల తహసిల్దార్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో2026,వ క్యాలెండర్ ఆవిష్కరణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో 2026,వ నూతన సంవత్సర క్యాలెండర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం పుల్కల్, మండల ఆధ్వర్యంలో, నూతన క్యాలెండర్ను, ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా, తహసిల్దార్,వంశీ కృష్ణ, డిప్యూటీ తహసిల్దార్, సతీష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దావీదు, ఎంపీడీవో,సూపరిండెంట్, రాములు, ఏఎస్ఐ, వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారామ్ నాయి, మండల గౌరవ అధ్యక్షులు రాజు నాయి, మండల అధ్యక్షులు హరీష్ కుమార్ నాయి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ నాయి, కృష్ణ నాయి, రాజు నాయి, శేఖర్ నాయి, రాదయ్య నాయి, విష్ణు నాయి, శివలింగం నాయి, పుల్కల్, గ్రామ గౌరవ అధ్యక్షుడు నరసింహులు నాయి, అధ్యక్షులు ఆంజనేయులు నాయి, మరియు వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు, పాల్గొనడం జరిగింది, అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులు వృత్తి, విద్య, రాజకీయ, మరియు సంఘ, అభివృద్ధి లో ముందుండి నడిపించాలని వారు కోరారు, గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, నుండి రాష్ట్ర స్థాయి వరకు, నాయి బ్రాహ్మణులు, చురుగ్గా ఉండాలని వారు విన్నవించారు.....

## సదాశివపేట పోలీస్ ఆధ్వర్యంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమం

### ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి:ఇన్స్పెక్టర్ వెంకటేశ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ సందర్భంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని సదాశివపేట పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్ నిర్వహించారు,కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టీ అరైవ్ - అలైవ్ వాహనదారుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది,1). మద్యం సేవించి వాహనం నడపకూడదు.2) హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయకూడదు3) రాంగ్ రూట్ లో వెళ్లకూడదు 4) సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదు 5) రోడ్ పై స్టంట్స్ చేయకూడదు 6) అతివేగంగా వాహనం నడపకూడదు 7) లైన్ క్రాసింగ్ చేయకూడదు8) లెఫ్ట్ సైడ్ నుండి ఓవర్ టేక్ చేయకూడదు9) ట్రాఫిక్ రూల్స్ పాటించాలి 10) ఇన్సూరెన్స్ అండ్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి11) మైనర్ లకు వాహనాలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదు.తమ అజాగ్రత్త వలన తనతో పాటు తమ కుటుంబాలకు,ఇతరుల ప్రాణాలకు హాని కలిగించరాదని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తాం,ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి,కారు నడిపే సమయంలో సిట్ బెల్ట్ ధరించాలి,యువకులు ప్రమాదాలు జరగకుండా అతివేగం తగ్గించి మనకు కంట్రోల్ అయ్యే వేగంతో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరూ జీవితం సంతోషంగా గడపాలని అని అన్నారు,ఈ కార్యక్రమంలో,సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి,సదాశివపేట తహసీల్దార్ బాల్ రాజ్, మున్సిపల్ కమిషనర్, శివాజీ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్,ఆర్టీసీ కంట్రోలర్ ప్రకాష్, సబ్ ఇన్స్పెక్టర్ నాగేష్,పోలీస్ సిబ్బంది,గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు



## వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

### - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సింగూర్ జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రౌండ్ వాటర్ నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ మేరకు నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు, జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు,బోర్వెల్ పంప్సెట్ల పూర్తి వివరాలు సేకరించి, మరమ్మతులకు అవసరమైన బోర్లను వెంటనే రిపేర్లు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా నారాయణఖేడ్ ప్రాంతంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు తలెత్తకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.క్రీడా సదుపాయాలపై సమీక్ష : అంతకు ముందు యువజన సంక్షేమ క్రీడల శాఖ, ఈఈ పీఆర్, వైద్య శాఖ అధికారులతో క్రీడా సదుపాయాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని స్విమ్మింగ్ పూల్ మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేసి, నైపుణ్యం గల సిబ్బందిని నియమించి ఏడాది పొడవునా నిర్వహణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంబేద్కర్ స్టేడియంలోని జిమ్లో పాడైన క్రీడా పరికరాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, స్టేడియం మరమ్మతుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మెడికల్ కళాశాలలో సీఎస్ఆర్ ఫ్రెండ్స్ సహకారంతో చేపట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు,అంగన్వాడీ కేంద్రాల విద్యుదీకరణ, మరమ్మతులు,అంగన్వాడీ కేంద్రాల విద్యుదీకరణ, చిన్న మరమ్మతులపై ఏసీఎల్బీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూ ఓ), విద్యుత్ శాఖ ఎస్ఈ, సీపీఓ, ఈఈ పీఆర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సదుపాయం లేని అంగన్వాడీ కేంద్రాలకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని, భవనాల్లో అవసరమైన చిన్న మరమ్మతులు పూర్తి చేసి పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

సదరన్ క్యాంపులు, పరీక్షలపై సూచనలు: సదరన్ క్యాంపుల్లో పరీక్షలు పూర్తయిన వారికి కార్డులు ఆలస్యం లేకుండా ఆన్లైన్లో అప్లోడ్ చేసి అందించాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో సదరన్ క్యాంపు పరీక్షలకు వచ్చే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు,


ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ పాండు, జడ్పి సీఈవో జానకి రెడ్డి, యువజన సంక్షేమ క్రీడా శాఖల అధికారి అఖిలేష్ రెడ్డి, ఎస్ ఈ మిషన్ భగీరథ రఘువీర్, ఈఈ మిషన్ భగీరథ పషా, ఇరిగేషన్ ఎస్సీ భీమ్, ఈఈ పి ఆర్ యుగంధర్, డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డిడి గ్రౌండ్ వాటర్ మోహన్, ఎల(క్ట్రిసిటీ ఎడి లావణ్య, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజాతో గాయపడ్డ వీరయ్యను పరామర్శించిన కరిపె శంకర్



రామంతాపూర్ వాసవి నగర్కు చెందిన వీరయ్య చైనా మాంజా వల్ల ప్రమాదానికి గురై, మెడపై 23 కుట్లు పడటంతో తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరిపె శంకర్ బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, శ్రీనివాస్, శ్యాము, వినోద్, సురేంద్ర చారి ,రఘునంధన్ పాల్గొన్నారు.

## బూరుగుపల్లి గ్రామ అభివృద్ధే నా ధ్యేయం:సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:** మోమిన్ పేట మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో గ్రామ సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి పెండింగ్లో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలకు తీసుకొని దశలవారీగా పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వేసవికాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర నేటి సరఫరా అందరి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నారు. అలాగే గ్రామంలో వీధి దీపాలఏర్పాటు చేస్తున్నారు. బూరుగుపల్లి సర్పంచ్ బూరుగుపల్లి సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి సేవలు ఆదర్శ ప్రాయమని గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ప్రశంసిస్తున్నారు. భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిర్విరామంగా కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.

# కొత్త కియా సెల్టోస్ ను ఘనంగా లాంచ్ చేసిన ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి జనవరి 12 (ప్రజాబలం)** ఆటోమోటివ్ కియా కొత్త కియా సెల్టోస్ ను ఘనంగా లాంచ్ చేసింది. ఇది ప్రాంతంలోని ఆటోమొబైల్ ప్రియులకు ముఖ్యమైన మైలురాయి. ఈ ఈవెంట్ కియా కట్టింగ్-ఎడ్జ్ ఎస్యువి లను అధునాతన ఫీచర్లు పెర్ఫార్మెన్స్తో అందించే కట్టుబాటును హైలైట్ చేస్తుంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామి రెడ్డి ఈ లాంచ్ను ప్రారంభించారు. కొత్త సెల్టోస్ స్థానిక మొబిలిటీ ఆర్థిక పెరుగుదలకు అందిస్తున్న దోహదాన్ని ఒక్కసారిగా చెప్పారు. ప్రధాన భాగస్వాములు జనరల్ మేనేజర్ సేల్స్ కే శ్రీనివాస్ ఫైనాన్స్ హెడ్ సూర్య సేల్స్ సర్వీస్ మేనేజర్లు వెంకట కృష్ణ పవన్ లు వాహనం ప్రీమియం డిజైన్ సేఫ్టీ ఇన్నోవేషన్లు సమర్థవంతమైన పవర్ట్రైన్లను ప్రదర్శించారు. హాజరైన వారు లైవ్ డెమోలు టెస్ట్ డ్రైవ్లను అనుభవించారు సెల్టోస్ విశాల ఇంటీరియర్లు కనెక్టెడ్ టెక్నాలజీని చూశారు.కొత్త సెల్టోస్ గురించి 2026 కియా సెల్టోస్ బెస్ట్సెల్లర్గా తన వారసత్వాన్ని మెరుగుపరుస్తూ ఇండియన్ రోడ్లకు తగిన కనెక్టివిటీ, బోల్డ్ స్టైలింగ్ వెర్సటైల్ ఇంజన్ ఆప్షన్లను అందిస్తుంది. ఆటోమోటివ్ కియా ఖమ్మంలో ఈ లాంచ్ కియా కస్టమర్లకు ప్రీమియర్ డెస్టినేషన్గా డీలర్షిప్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. వివరాలకు ఆటోమోటివ్ కియా ఖమ్మం సంప్రదించండి తెలిపారు

# మధుర నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణం 33వ వార్డు మధురనగర్ లో మాజీ కౌన్సిలర్ మురళీధర్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ,గత ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు,అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను రద్దు చేసి,కొత్తగా నిధులు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు,అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడం తమ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు,ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు,మొదటి బహుమతి అనూషకు రూ.5,000, రెండో బహుమతి జ్యోతికి రూ.3,000, మూడో బహుమతి పద్మకు రూ.2,000 అందజేశారు,ఈ సందర్భంగా వార్డులోని పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు,ముఖ్యంగా రోడ్డు వసతుల కల్పనను కోరారు,దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, వార్డు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, ప్రభాకర్,శ్రవణ్,మొగులయ్య,రాఘవేందర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్,మోహన్, ప్రవీణ్,రమణ రెడ్డి, నరసింహ చారి, శ్రీనివాస్ రావు, శంకర్ చారి, గౌరీ, కృష్ణవేణి, పద్మ, మాదవి, శోభా, అక్షయ్, జలందర్, నరేష్,అఖిల్, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# భోగి సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం)**భోగి సంక్రాంతి కనుమ పండుగల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులతో పండుగ సంబరాలు వెల్లివిరియాలని ప్రజలంతా ఆనందాన్ని పంచుకుంటూ ఈ పర్వదినాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని కార్మికులు ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో భోగభాగ్యాలు పొందాలని కోరుకున్నారు. సాంప్రదాయ పూజలు, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుంటూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం శాంతి సమృద్ధి నిండాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ నామ తన శుభాకాంక్షలను తెలిపారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట రహదారి భద్రతా చర్యలు - జిల్లా కలెక్టర్ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 13(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు,మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ సమీ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయా లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలపై కలెక్టర్ సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద గుర్తించిన అంశాలు, ప్రమాదాలకు కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని, ఇందుకోసం అన్ని శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సమగ్ర ప్రణాళికతో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు,నేషనల్ హైవే-65లో గుర్తించిన జంక్షన్ల వద్ద సరిపడా లైటింగ్, సూచిక బోర్డులు, స్టడ్స్, బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఆదేశించారు. పెద్ద చెట్ల వల్ల లైటింగ్ స్పష్టంగా కనిపించని చోట్ల మున్సిపల్ కమిషనర్, డీపీఓ సహకారంతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలనిసూచించారు,అదేవిధంగా నేషనల్ హైవే-161పై ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ వద్ద సూచిక బోర్డులు, స్టడ్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలనితెలిపారు,అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు,రోడ్డు ప్రమాదాల్లో అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రతిపాదిత ప్రాంతాల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని,108 అంబులెన్స్ వాహనాలకు అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. అంబులెన్స్ డ్రైవర్లకు, ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్ డ్రైవర్లకు అత్యవసర వైద్య సేవలు, సీపీఆర్‌పై శిక్షణ అందించాలని ఆదేశించారు,సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు తదుపరి సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు,ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, డీఎం అండ్ హెచ్ఓ వసంత్ రావు, ఆర్డీవో రాజేందర్, జిల్లా రవాణా అధికారి అరుణ, తదితరులు పాల్గొన్నారు,అనంతరం నిమ్జ్, టీజీఐఐసి, ట్రిపుల్ ఆర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, రైతులకు మంజూరైన పరిహార అవార్డుల చెల్లింపుల వివరాలు, పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పురోగతి ,రైతులకు ఇంకా చెల్లించాల్సిన చెల్లింపులపై కలెక్టర్ సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

# జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో రోబోటిక్ మిషన్ ను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు

## హాజరైన పలువురు ప్రముఖులు



**ఖమ్మం ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో ఉన్న జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోకాళ్ల, తొంటి మార్పిడి రోబోటిక్ మిషన్ ను బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఖమ్మం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు లు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రథమంగా మోకాళ్ళ, తొంటి మార్పిడి సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా సులువైన మార్గంలో సర్జరీ చేసేందుకు రోబోటిక్ మిషన్ ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్(ఎంఎస్), డాక్టర్ రేణుక కు అభినందనలు తెలియజేశారు. మోకాళ్ళ, తొంటి సమస్యతో బాధపడే రోగులు రోబోటిక్ సహాయంతో మార్పిడికి హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లేవారు. ఇప్పుడు రోబోటిక్ సహాయంతో చేసే మోకాళ్ల, తొంటి మార్పిడి మన ఖమ్మంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు. దింతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద నగరాలకు వెళ్లే ప్రయాస లేకుండా తక్కువ ఖర్చుతో కూడిన మోకాళ్ళ మార్పిడి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. రోబోటిక్ సహాయంతో మార్పిడి చేసుకున్న రోగులకు ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, వేగంగా కోలుకోవడం, దీర్ఘకాలికంగా మన్నిక లభిస్తాయన్నారు. మోకాళ్ళ మార్పిడితో బాధపడే రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జాబిశెట్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావులతో పాటు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్, భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, ఆర్టీసీ వెంకటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు





# వంజరి సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి: డా. కొండేరు రాకేష్ డిమాండ్



**జనవరి 13 హైదరాబాద్ (ప్రజాబలం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని వంజరి సమాజానికి అన్ని రాజకీయ పార్టీలు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి, సామాజిక న్యాయం చేకూర్చాలని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కొండేరు రాకేష్ (గ్రాష్ట్ర.ఐ) డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ఈ సమాజం రాజకీయంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.70 ఏళ్లలో ఒక్కరే ఎమ్మెల్యేనా.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1956 నుండి 2026 వరకు గడిచిన 70 ఏళ్ల కాలంలో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన ఏ పార్టీ కూడా వంజరి సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించలేదని విమర్శించారు. చారిత్రక గణాంకాలను పరిశీలిస్తే, ఇంత సుదీర్ఘ కాలంలో ఈ సమాజం నుండి కేవలం ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఎన్నిక కావడం, ఈ సామాజిక వర్గం ఎంతటి రాజకీయ వివక్షకు గురవుతుందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరం మరియు జీహెచ్ఎంసీ పరిధిలో వంజరి సమాజం రాజకీయంగా అణగారిపోయిందని ఆయన గుర్తు చేశారు.90 శాతం మంది పేదరికంలోనే..వంజరి సమాజం ఆర్థికంగా బలంగా ఉంటుందని బయట ఒక భ్రమ ఉంది. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది అని రాకేష్ వివరించారు. ఈ సామాజిక వర్గంలో సుమారు 90 శాతం మంది వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు మరియు దినసరి కూలీలుగా జీవనం సాగిస్తున్నారని, వారు కనీస అవసరాల కోసం నేటికీ పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సమాజమైనా అభివృద్ధి చెందాలంటే రాజకీయ అధికారం అత్యంత అవసరమని, నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం లేనప్పుడు సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన విశ్లేషించారు.రాజకీయ పార్టీలకు విజ్ఞప్తిత్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ (+ఎవీజ) ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, అన్ని రాజకీయ పార్టీలు వంజరి సమాజానికి తగిన సంఖ్యలో సీట్లు కేటాయించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వంజరి అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలి. రాజకీయ ప్రాతినిధ్యం ద్వారానే వంజరి సమాజంలోని పేదరికాన్ని తొలగించి, వారిని అభివృద్ధి పథంలోకి నడిపించడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ న్యాయమైన డిమాండ్‌ను తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ గుర్తించి, సామాజిక సమానత్వం దిశగా అడుగులు వేయాలని డా. కొండేరు రాకేష్ విజ్ఞప్తి చేశారు.

# గుడి చెరువు బోటింగ్ తో మా కుటుంబాలు రోడ్డున పడతాయి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గంగపుత్రుల వినతి



**ప్రజాబలం దినపత్రిక (జనవరి -13)**రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో గుడి చెరువులో ఏర్పాటు చేయబోవు బోటింగ్ తో తమ జీవనోపాధి దెబ్బతింటుందని వేములవాడ పట్టణానికి చెందిన గంగపుత్రులు మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడి చెరువులో చేపలు పట్టుకొని అమ్మడమే జీవనోపాధిగా ఎంచుకున్నామని, గతంలో దేవాలయ అభివృద్ధి కొరకు 35 ఎకరాల చెరువును తీసుకోవడం జరిగిందని, ఇప్పటికీ అంత మొత్తంలో స్థలాన్ని కేటాయించిన అందులో పూడిక తీయలేదని, ప్రస్తుతం ఉన్న చెరువులో బోటింగ్ తో కచ్ వలలు, చేత వలలు తెగిపోయే ప్రమాదం ఉందని, దాంతోపాటు జీవనోపాధి దెబ్బతిని గంగపుత్రుల కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గంగపుత్రులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. గంగపుత్ర సంఘం సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పర్శయ్య, కూర దేవయ్య, గౌరవ అధ్యక్షులు పంపరి దేవయ్య, గంగపుత్ర సంఘం యూత్ అధ్యక్షులు కూర దేవేందర్, కూర ఎల్లయ్య,పంపరి అశోక్, దివిటి శంకర్, దివిటి గణేష్, కూర రాజు, పూస శంకర్, పూస శివ, గంగపుత్ర సభ్యులు పాల్గొన్నారు.



# ప్రయాణికులు గాయపడిన ఘటనపై మంత్రి తీవ్ర విషాదం వ్యక్తం చేశారు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి నుండి నారాయణఖేడ్ వెళ్తున్న (టీజీఎస్ఆర్టిసి ) బస్సు వైకుంటపురం సమీపంలో, బస్సు,ఫ్లెక్సీలను తరలించే ఆటోను వెనుక నుండి ఢీకొన్న సంఘటనలో, జరిగిన ప్రమాదంలో, బస్సులో ప్రయాణిస్తున్న బాలిక పూజ, మృతి చెందడంతో పాటు,మరో 7, గురు ప్రయాణికులు, గాయపడిన సంఘటనపై, మంత్రి తీవ్ర విషాదం వ్యక్తం చేశారు, నారాయణఖేడ్, మండలం, రాయికల్, గ్రామానికి చెందిన పూజ, బాసరలోని (ఐఐటి ) మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న పూజ, (17) ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రికి తరలించే సమయంలో, చనిపోయిన సమాచారం తెలుసుకొని, మంత్రి విచారం వ్యక్తం చేశారు, ఈ ఘటనలో గాయపడిన,7, గురు ప్రయాణికులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా వైద్యా శాఖ అధికారిని, ఆదేశించారు, స్వల్పంగా గాయపడిన ఇతర ప్రయాణికులకు, చికిత్స అందించి, అండగా నిలవాలని మంత్రి ఆదేశించారు.......

## సంక్రాంతి వేళ ..పంతంగి టోల్ ప్లాజా వద్ద నిలిచిన వాహనాలు



హైదరాబాద్ జనవరి 13 ;సంక్రాంతి పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్ - విజయవాడ హైవేపై రద్దీ కొనసాగుతోంది. ఏపీ వైపునకు వెళ్తున్న వాహనాలతో రహదారులు కిక్కిరిసిపోతున్నాయి.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజాతో పాటు పెద్ద కాపర్తి, చిట్యాల వద్ద వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

# కట్టా గాంధీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

## మంచి ప్రజా నాయకుడిని కోల్పవడం బాధాకరం

## కట్టా పూర్ణ కట్టా సుధీర్ ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు





**ఖమ్మం ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ మృతి పట్ల ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గాంధీ మరణ వార్త తెలియగానే వారి కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. కమ్యూనిస్ట్ యోధుడుగా గాంధీ ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని భౌతికంగా మన మధ్య లేకపోయినా మధిర ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు. మధిర రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నిత్యం బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన మంచి ప్రజా నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

# మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణంజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 13** :రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని,వాహనం నడిపేటప్పుడు నిర్దేశిత వేగాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సుకు డి.సి.పి.ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని,వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో కట్టుబడినస్త్రీతే లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, అయినప్పటికీ వాహనాలు నడిపినట్లయితే సదరు వ్యక్తికి సంబంధించిన లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,రోడ్డు ప్రమాదాలను నివారించాలని, కుటుంబ సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు.తాండూర్ మండల కేంద్రానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధితురాలి కూతురు స్వాతికి బెల్లంపల్లి శాసనసభ్యులు 10 వేల రూపాయలు,ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మకి బోనాలు సమర్పించిన భక్తులు

## వేములవాడ



**ప్రజాబలం దినపత్రిక (జనవరి -13)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయానికి భక్తులు మంగళవారం రోజున బోనాలు సమర్పించుకున్నారు. సంక్రాంతి సెలవులు వరుసగా రావడంతో సుధీర ప్రాంతాల నుండి భక్తులు వేములవాడకు చేరుకొని మొదటగా భీమేశ్వర స్వామినీ దర్శించుకున్న అనంతరం కోడెమొక్కు చెల్లించుకుని బద్ది పోచమ్మ ఆలయానికి గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడి బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కును చెల్లించుకున్నారు.

# కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

## విత్తన విద్యుత్ బిల్లుల సవరణ రద్దు చేయాలి
## స్కీమ్ వర్కర్స్ ను పర్మిట్ చేయాలి
## రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విత్తన విద్యుత్తు సవరణ బిల్లులు రద్దు చేయాలని , విబి రాంజీ చట్టం చేయాలని, దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో కార్మికులు రైతులు భాగస్వాములు కావాలని, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, గొల్లపల్లి జయరాజు, పిలుపునిచ్చారు, సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో చౌటాకూర్, మండలం శివంపేట,గ్రామంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వానికి, కార్మిక రైతు,, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను, తిప్పి కొట్టాలని అన్నారు, జనవరి 19,న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శనలో అధిక సంఖ్యలో పాల్గొనాలని, పిలుపునిచ్చారు, గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రజల హక్కులను కాలరాయడమే కాక, రా(ష్టాల హక్కులను హరిస్తూ, చట్టాలను చేస్తున్నదని అన్నారు, ఒక వైపున ప్రజా సంక్షేమం వల్లిస్తూనే, 11,సంవత్సరాల పాలనలో, కార్పొరేట్ సంస్థలకు,రూ,16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చిందన్నారు, చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను, అదాని, అంబానీ వంటి, బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతుందన్నారు, అత్యంత ప్రమాదకరమైన, 4 లేబర్ కోడ్లను, అమలు విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి- జి రాంజీ చట్టం, భీమా రంగంలోకి, 100 విదేశీ పెట్టుబడులకు అనుమతి,అణురంగంలోనికి ప్రైవేట్ కంపెనీలకు, అనుమతిని ఇస్తుందన్నారు, వీటికి వ్యతిరేకంగా సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘుల ఆధ్వర్యంలో, రాష్ట్రవ్యాప్తంగాజరిగే ఆందోళనలో, కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు, భాగస్వాములు కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, విట్టల్, సిఐటియు నాయకులు భూషణం, సురేష్,జయపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు......

# పట్లూర్ సర్పంచ్ పరశురాం, కాజా ఆధ్వర్యంలో భారీక్రికెట్,టోర్నమెంట్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ సర్పంచ్ పరశురాం, కాజా, ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ మాజీ ఎంపిటిసి సురేష్, మహేష్, ఉపసర్పంచ్ అఖిల్, రియాజ్ పటేల్, అఫ్రోజ్, కాశీనాథ్, కార్యక్రమానికి హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు పట్లూర్ అనుబంధ గ్రామమైన కటే పాడు తాండపక్కన గ్రౌండ్లో ట వర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,మొదటి బహుమతి 25000 వెయ్యిలు నగదు ఒకకప్పు రెండో బహుమతి 15000 వెయ్యిలు నగదు ఒక కప్పు ఇప్పటివరకు టోర్నమెంట్లో పాల్గొనడానికి 36 టీములు హాజరు కావడం జరిగింది గెలుపు ఓటమిసర్వసాధారణము కానీ యువత సమరస్యంగా సంతోషంగా ఆట పోటీల్లో పాల్గొని టోర్నమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మర్పల్లి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు ఆటల్లో మంచి నైపుణ్యం ఉన్నవారినీ గుర్తించి మంచి గ్రీటింగ్స్ ఇచ్చి ముందు ముందు వారు మంచి విజయాలు ఆస్వాదిస్తారని కోరుతా ఉన్నానని పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు



# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు అభినందనీయం

## కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగేందర్
## కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్ ప్రారంభించిన తుమ్మల యుగేందర్



**ఖమ్మం ప్రతినిధి జనవరి 13 (ప్రజాబలం)** యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగేందర్ అన్నారు. సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా నగరంలో నూతనంగా ఏర్పాటైన కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగేందర్ రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు.రెస్టారెంట్ యజమానులు బొజ్జ వినోద్ కుమార్, పోతునూక సాయి కిరణ్ షేక్ మోలానా మాట్లాడుతూ రుచికరమైన వంటకాలు, సరసమైన ధరలు, వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. సంక్రాంతి





పర్వదినాన ఖమ్మం కొత్త బస్టాండ్ ఎదురుగా ప్రారంభమైన కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్ ఖమ్మం ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, స్థానిక కార్పొరేటర్ ఫరీదా, బంధువులు, స్నేహితులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు

# గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు






**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 13:** తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు జనరల్ గురుకులాల్లో ప్రవేశాలకు 5 నుండి 10వ తరగతి వరకు కామన్ ఎంట్రేన్స్ టెస్ట్ -2026 పరీక్షకు గాను ఈ నెల 21 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ సైట్ https://tgcet.cgg/gov.in https://tgswreis.telangana.gov.in https://tgtwgurukulam.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏవేని సందేహాలు సమస్యలు ఉంటే ఫోన్ నంబర్ ుఊజౌ=జు×ూ -040 23391598, వీఙీూదీజఔ=జు×ూ -040-23328266, ుఊఔ=జు×ూ-8333800221, ు+=జు×ూ-040-24734899 లలో సంప్రదించగలరని వివరించారు. అభ్యర్థులు అప్లై చేసుకొనుటకు కుల, ఆదాయ, సర్టిఫికెట్లు, ఆధార్, బర్త్ సర్టిఫికెట్, ఫోటో, స్టడీ కండక్ట్ సర్టిఫికెట్లు కావలసి ఉంటాయని అన్నారు. ఈ పరీక్ష ఫిబ్రవరి 22 న నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

## ముగ్గులతో మన సాంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో విశిష్టత ఉంది
## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ టౌన్ ప్రజాబలం దినపత్రిక (జనవరి -13)** వేములవాడ పట్టణంలోని మంగళవారం రోజున వాసవి కళ్యాణ మండపంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి తో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండగ పర్వదినంన ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం పట్ల సంస్కృతి సాంప్రదాయాలకు ఒక ప్రతీకా అని ఆనాటి కరోనా కష్టకాలం నుండి నేటి వరకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అలుపెరుగకుండా చేస్తున్న అన్నదాన కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com